ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



వారం కిందట స్విమ్స్ ఆవరణలోనే విధులకు వస్తున్న వైద్యురాలితో ఓ వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీనిపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాం. ఇప్పటి వరకు ఎలాంటి చర్యల్లేవు. కేసూ నమోదు చేయలేదు. ఇప్పుడు.. ఓ మహిళా డాక్టరుపై రోగి దాడి చేశారు. సహచర వైద్యులు అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇలాంటివి చాలా జరిగాయి. ఈ పరిస్థితుల్లో మేమెలా వైద్యం అందించగలం? కోల్‌కతాలాంటి ఘటనలు జరిగితే కానీ స్పందించరా?

ఇదీ టీటీడీ యాజమాన్యానికి స్విమ్స్‌లోని జూనియర్ డాక్టర్ల (జూడాలు) సూటి ప్రశ్న.

మాపై ఎందుకింత నిర్లక్ష్యం



న్యాయం కోసం గంటల తరబడి నిరసన తెలుపుతున్న మా కోసం ఒక్క పది నిమిషాలు వచ్చి వెళ్లే సమయం టీటీడీ అధికారులకు లేదా? మాపై ఎందుకింత నిర్లక్ష్యం? డ్యూటీలో ఉన్న వైద్యులకు గట్టి భద్రత కల్పించమనే కదా అడుగుతున్నాం.

- తేజశ్రీ, జూనియర్ డాక్టరు

వైద్యురాలి ప్రాణాలు పోయి ఉంటే..



కోల్‌కతాలో వంటి ఘటన ఇక్కడ జరిగితేనే టీటీడీ అధికారులు స్పందిస్తారా? మాకు రక్షణ కల్పించడానికి ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలియడం లేదు. ఈ రోజు జరిగిన దాడిలో వైద్యురాలి ప్రాణాలు పోయి ఉంటే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు?

- విష్ణుశ్రీ, జూనియర్ డాక్టరు



'కోల్‌కతా'వంటి ఘటన జరిగితేనే స్పందిస్తారా?

- స్విమ్స్‌లో వైద్యురాలిపై రోగి దాడి చేయడంతో నిరసనకు దిగిన జూడాలు
- రక్షణపై టీటీడీ ఈవో హామీ ఇవ్వాలంటూ డిమాండ్
- ఆస్పత్రి అధికారులు, జేఈవో నచ్చజెప్పినా ఆగని ఆందోళన

జూనియర్ డాక్టరుపై దాడికి పాల్పడుతున్న బంగారు రాజు



జూనియర్ డాక్టర్లకు నచ్చజెబుతున్న పోలీసులు, స్విమ్స్ డైరెక్టర్, తదితరులు

తిరుపతి(వైద్యం), ఆగస్టు 24: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారాన్ని వ్యతిరేకిస్తూ ఓ పక్క నిరసనలు చేస్తుంటే.. స్విమ్స్‌లో ఓ వైద్యురాలిపై రోగి దాడి చేయడం కలకలం సృష్టించింది. శనివారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో స్విమ్స్ అత్యవసర విభాగంలో విధుల్లో ఉన్న హౌస్‌సర్జన్ డాక్టర్ స్పందనపై అక్కడ చికిత్స పొందుతున్న బంగారు రాజు అనే రోగి దాడికి పాల్పడ్డాడు. విజయనగరం జిల్లాకు చెందిన ఇతను శుక్రవారం శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చి అపస్మారక స్థితిలో పడి ఉండటంతో తొలుత తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడినుంచి స్విమ్స్‌కు రెఫర్ చేయడంతో అత్యవసర విభాగానికి తీసుకొచ్చి, చికిత్స అందిస్తున్నారు. ఉన్నట్టుండి ఇతడువిధుల్లోని జూనియర్ డాక్టర్ స్పందన తలను మంచానికేసి కొట్టాడు. మిగతా వైద్యులు అతడిని అడ్డుకోవడంతో స్వల్ప గాయంతో ఆమె బయటపడ్డారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయని, తమకు రక్షణ లేదంటూ



చికిత్స పొందుతున్న బంగారు రాజు

స్విమ్స్‌లోని జూనియర్ డాక్టర్లు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో అత్యవసర విభాగం ముందు నిరసనకు దిగారు. రెండు గంటల పాటు వీరి నిరసనను ఎవరూ పట్టించుకోక పోవడంతో డైరెక్టర్ డౌన్ డౌన్, ప్రిన్సిపాల్ డౌన్ డౌన్, నో సేఫ్టీ.. నో సర్వీస్ అంటూ నినాదాలు చేశారు. స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్, శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఉషా కళావత్ వచ్చి జూడాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. 'మీ మాటలపై మాకు నమ్మకం లేదు. టీటీడీ ఈవో వచ్చి మా రక్షణపై లిఖితపూర్వకంగా హామీ ఇస్తేనే నిరసన విరమిస్తాం' అని భీష్మించుకున్నారు. రాత్రి ఎనిమిది గంటల తర్వాత టీటీడీ అదనపు సీవీఎస్వో శివకుమార్ వచ్చి.. ప్రస్తుతం ఉన్న 140 మంది సెక్యూరిటీతో పాటు అదనంగా మరో 70 మందితో భద్రతా చర్యలు చేపడతామని, రాపిడ్ సెక్యూరిటీ ఫోర్స్ ఏర్పాటు,



మొబైల్ రక్షక భటులతో నిరంతరం గస్తీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనికికూడా జూడాలు శాంతించలేదు. భద్రత కల్పించే బాధ్యత తమదని వెస్ట్ డీఎస్పీ వెంకట నారాయణ హామీ ఇవ్వగా.. వారం కిందట ఓ వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించడంపై ఫిర్యాదు చేస్తే ఇంత వరకు కేసు ఎందుకు నమోదు చేయలేదని జూడాలు ప్రశ్నించారు. కేసు ఎందుకు నమోదు చేయలేదని సీఐ రామకృష్ణను డీఎస్పీ అడిగారు. కేసు నమోదు చేయని వారికి వెంటనే చార్జి మెమో జారీ చేస్తామని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామన్నారు. అయినా ఈవో వస్తేనే ఆందోళన విరమిస్తామని జూడాలు తేల్చిచెప్పారు. రాత్రి 11.40 గంటల ప్రాంతంలో జేఈవో గౌతమి వచ్చి సర్దిచెప్పినా జూడాలు వినిపించుకోకుండా నిరసన కొనసాగించారు.

5లోగా ఉపాధ్యాయ పురస్కారానికి ప్రతిపాదనలు

తిరుపతి(విద్య), ఆగస్టు 24: ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సెప్టెంబరు 5వతేదీ లోగా ప్రతిపాదనలను ఉప, మండల విద్యాశాఖాధికారుల ద్వారా పంపించాలని సూచించారు. నిర్ణీత గడువు దాటాక ప్రతిపాదనలు స్వీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

మొదలైంది

- తిరుపతిలో టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై సీఐడీ విచారణ
- పలు ఫైళ్ల స్వాధీనం
- సహకరించని అధికారులు?

తిరుపతి, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతిలో జరిగిన ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవలప్‌మెంట్ రైట్ (టీడీఆర్) బాండ్ల కుంభకోణంపై సీఐడీ అధికారులు విచారణ మొదలుపెట్టారు. శనివారం నలుగురు సీఐడీ అధికారుల బృందం కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లింది. పట్టణ ప్రణాళిక విభాగంలో పలు డాక్యుమెంట్లను పరిశీలించారు. టీడీఆర్ బాండ్ల అవకతవకలపై వివరాలు సేకరించారు. స్థల సేకరణలో ఎకరాల్లో గుర్తించి, బాండ్ల జారీకి చదరపు గజాల్లో లెక్కించినట్టు, అగ్రికల్చర్, రెసిడెన్షియల్ పరిధిలోని స్థలాలను కూడా కమర్షియల్‌గా రిజిస్ట్రేషన్ విలువ పెంచేసి భారీగా లబ్ధిపొందినట్టు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు సమాచారం. మరింత లోతుగా విచారించేందుకు తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలో ఒక గదిని ఏర్పాటు చేయాలని సీఐడీ బృందం మున్సిపల్ ఉన్నతాధికారులను అడిగినట్టు తెలిసింది. అయితే టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసులురెడ్డి.. సీఐడీ అధికారుల బృందం వచ్చే సమయంలో కార్యాలయం నుంచి ఉద్దేశ పూర్వకంగానే వెళ్లిపోయినట్టు సమాచారం. దీంతో కిందిస్థాయి సిబ్బందితో మాట్లాడి పలు ఫైళ్లను తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే తిరుపతి కార్పొరేషన్లో డిప్యుటేషన్‌పై పనిచేసిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రహ్మణ్యంపై పదిరోజుల క్రితం ప్రభుత్వం బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే. తిరుపతి ఏసీపీగా డిప్యుటేషన్ రద్దు చేస్తూ రాజంపేట మున్సిపాల్టీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీవో)గా బదిలీచేశారు. అయితే అక్కడ బాధ్యతలు స్వీకరించకుండా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ప్లానింగ్ విభాగంలో చేరేందుకు బాలసుబ్రహ్మణ్యం చక్రం తిప్పుతున్నట్టు తెలుస్తోంది. ఆయనకు తుడా ప్లానింగ్ విభాగంలో పోస్టింగ్ ఇవ్వాలని తిరుపతి, చంద్రగిరి కూటమి ఎమ్మెల్యేలు కూడా సిఫారసు లేఖలు అందజేసినట్టు సమాచారం. ఓవైపు టీడీఆర్ బాండ్ల అక్రమాలను నిగ్గు తేల్చాలని టీడీపీ నేతలు ఆనం వెంకటరమణారెడ్డి, రవినాయుడు అధిష్ఠానానికి ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశిస్తే, మరోవైపు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను తిరిగి తెప్పించుకునేందుకు కూటమి ఎమ్మెల్యేలే సమర్థించడం విమర్శలకు తావిస్తోంది.

శ్రీకాళి సేవలో 'సరిపోదా శనివారం'



'సరిపోదా శనివారం'చిత్ర హీరో నాని, హీరోయిన్ ప్రియాంక మోహన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈనెల 29వ తేదీన ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో వీరు శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. రాత్రి తిరుమలలోనే బసచేసి శనివారం ఉదయం నాని దంపతులతోపాటు ప్రియాంక ఆలయంలోకి వెళ్లి తిరుమలేశుడిసేవలో పాల్గొన్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

గంజాయి.. సై..రన్!



వైద్యశాలలో చికిత్స పొందుతున్న డీఎస్పీ



పోలీసుల అదుపులో కారు డ్రైవర్ సూర్యనారాయణ

- అర్ధరాత్రి ముఠా కోసం పోలీసుల చేజింగ్
- నెల్లూరు రూరల్ డీఎస్పీపైకి దూసుకెళ్లిన కారు
- నెల్లూరు, తిరుపతి పోలీసుల అప్రమత్తం
- గూడూరు మీదుగా కడప జిల్లాలోకి వెళ్లే ప్రయత్నం
- అడుగడుగునా వెంబడించిన పోలీసులు
- కాలువలోకి దూసుకెళ్లిన సీఐ వాహనం
- కోనసముద్రం దాటాక ఆగిన చేజింగ్
- రోడ్డు లేకపోవడంతో పొలాల్లో ఆగిన కారు
- డ్రైవర్ అరెస్ట్.. మరో ఇద్దరు ఏమయ్యారు?
- పూర్తిస్థాయిలో విచారిస్తున్న పోలీసులు

ఎర్రచందనం దుంగలు, గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాలను పట్టుకునేందుకు పోలీసు వాహనాలు రయ్.. రయ్... మంటూ దూసుకుపోయే దృశ్యాలు సినిమాల్లో చూస్తుంటాం. సాహసోపేత చేజింగ్‌లు చేసి చివరకు దొంగలను పట్టుకుంటారు. అలాంటి సీన్ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సాగింది. ఓ గంజాయి ముఠాను పట్టుకునేందుకు నెల్లూరు, తిరుపతి జిల్లాల పోలీసులు రాత్రంతా కంటిమీద కునుకులేకుండా కష్టపడ్డారు. చివరకు కారుతోపాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ చేజింగ్‌లో డీఎస్పీ గాయాలపాలవగా, ఇద్దరు సీఐలకు త్రుటిలో ప్రమాదం తప్పింది.

● అసలేం జరిగిందంటే..

విశాఖ నుంచి చెన్నైకి ఓ వాహనంలో భారీగా గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం శుక్రవారం రాత్రి నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ రావు అందింది. వెంటనే ఆయన కోవూరు పోలీసులను అప్రమత్తం చేశారు. ఈలోపు ఏపీ39డీజే1000 నెంబరు గల తెలుపురంగు కారు వేగంగా లారీల మధ్యలో దూసుకెళ్లింది. ఈ విషయాన్ని పోలీసు అధికారులకు తెలియజేశారు.

● అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో..

వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద అర్ధరాత్రి రూరల్ డీఎస్పీ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. సరిగ్గా 1.30 గంటల ప్రాంతంలో కోవూరు పోలీసులు తెలిపిన నెంబరు గల కారు అక్కడకు రావడంతో ఆపారు. డ్రైవర్ పక్కగా నిలపగా తనిఖీ చేసేందుకు డీఎస్పీ వెళ్లారు. అంతే.. ఒక్కసారి కారు వాయువేగంతో ముందుకు దూసుకెళ్లింది. దీంతో డీఎస్పీ కింద పడటంతో తలకు గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందజేసి, అప్రమత్తం చేశారు. తిరుపతి జిల్లా పోలీసులకూ సమాచారం ఇచ్చారు. గాయపడిన డీఎస్పీని నెల్లూరులోని ఓ ప్రైవేటు అసుపత్రికి తరలించారు.



కల్వర్టును ఢీకొని కాలువలోకి దూసుకెళ్లిన ఆత్మకూరు సీఐ వాహనం

● 3 గంటలు టెన్షన్.. టెన్షన్

వెంకటాచలం టోల్‌ప్లాజా నుంచి దూసుకెళ్లిన కారు తెల్లవారుజామున 4.20 గంటల వరకు అంటే 3 గంటల పాటు పోలీసులకు కంటిమీద కునుకులేకుండా చేసింది. వెంకటాచలం దాటిన తర్వాత బూదనం టోల్‌ప్లాజా వద్దకు కారు వస్తుందని తిరుపతి జిల్లా పోలీసులు అక్కడ కాపుకాశారు. అయితే అనూహ్యంగా గూడూరు పట్టణంలోకి వెళ్లి పాత బస్టాండు వద్ద విధుల్లో ఉన్న వాకాడు ఇన్‌స్పెక్టర్ హుస్సేన్‌బాషా, పోలీసుల పైకి దూసుకెళ్లింది. రెప్పపాటులో వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. అక్కడ నుంచి పొదలకూరు మీదుగా చేజర్ల, కలువాయి, అప్పారావు పాలెం, ఆత్మకూరు మీదుగా కడప వెళ్లేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు.

● పొలాల్లోకి వెళ్లి దొరికిపోయి..

జిల్లావ్యాప్తంగా అప్రమత్తమైన పోలీసులు ప్రతి కూడలిలో తనిఖీలు ముమ్మరం చేశారు. నెల్లూరు-ముంబయి రహదారిలోని మర్రిపాడు మండలంలోని డీసీపల్లి టోల్‌ప్లాజా వద్ద కాపుకాశారు. టోల్‌ప్లాజా ముందున కోనసముద్రం గ్రామం వైపు తెల్లవారుజామున 4.20 గంటలకు తెలుపు రంగు కారు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఆత్మకూరు సీఐ గంగాధర్ తన సిబ్బందితో కారును వెంటాడారు. అయితే, కోనసముద్రం సమీపంలో మలుపు వద్ద కల్వర్టుపై సిమెంట్ దిమ్మెను సీఐ కారును ఢీకొని కాలువలోకి దూసుకెళ్లింది. అయితే వెనుకే వస్తున్న మరో పోలీసు వాహనం కారును వెంటాడింది. కోనసముద్రం గ్రామం దాటాక పొలాలు మాత్రమే ఉండటంతో రోడ్డు లేక కారు అక్కడే ఆగిపోయింది. వెంటనే పోలీసులు కారుతోపాటు డ్రైవర్ సూర్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ రాజమహేంద్రవరం సమీపంలోని రాజానగరం వాసిగా పోలీసులు గుర్తించారు.

● గంజాయి ఏమైంది!?

వెంకటాచలం వద్ద కారులో డ్రైవర్‌తోపాటు ముగ్గురు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. అయితే, డ్రైవర్ మాత్రమే పట్టుబడటంతో మిగిలిన ఇద్దరు ఏమయ్యారని పోలీసులు ఆరా తీస్తున్నారు. అంతేగాక కారులో రవాణా చేస్తున్న గంజాయిని ఎక్కడ డంప్ చేసి ఉంటారని విచారిస్తున్నారు. ఏదిఏమైనా అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు టెన్షన్ పెట్టిన కారు చివరకు దొరకడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడు నిందితులు, దాచిన గంజాయిని వెలికితీసే పనిలో పడ్డారు.

- నెల్లూరు (క్రైం)/వెంకటాచలం/మర్రిపాడు

రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్

- ఓ కుటుంబంపై దాడి
- ఇద్దరికి గాయాలు

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 24: తిరుపతి పరిసర ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్‌లు రెచ్చిపోతున్నాయి. తాజాగా ఓ బ్యాచ్ ఇంటిమీద దాడిచేసి ఇద్దరిని గాయపరిచింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి రూరల్ మండలం మల్లంగుంటకు చెందిన టీడీపీ నేత చంద్రబాబు నాయుడు తన భార్య మల్లికతో కలిసి పది రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్నారు. మల్లంగుంట వినాయకనగర్‌కు చెందిన రౌడీషీటర్ కుల్లా అలియాస్ వెంకటేష్, తన అనుచరులు కొందరు ఉప్పరపల్లె చెక్‌పోస్టు వద్ద రోడ్డుకు అడ్డంగా కారు ఆపి మద్యం తాగుతున్నారు. కారు అడ్డం తొలగించమని వారిని చంద్రబాబు కోరారు. మద్యం మత్తులో ఉన్నవారు తిరస్కరించారు. చేసేదేమీలేక పక్క నుంచి వెళుతుండగా కారుతో ఢీకొట్టారు. ఆ ప్రమాదం నుంచి తప్పించుకుని ఎలాగోలా చంద్రబాబు దంపతులు ఇంటికి చేరుకున్నారు. వారం తర్వాత వెంకటేష్, అతడి అనుచరులు డిల్లీ, హరి, ఈశ్వర్‌తోపాటు మరి కొందరితో చంద్రబాబు ఇంటి ముందుకొచ్చి భారీ ఎత్తున టపాసులు కాలుస్తూ దుర్భాషలాడారు. ఈనేపథ్యంలో వారు మళ్లీ శుక్రవారం అర్ధరాత్రి చంద్రబాబు ఇంటికొచ్చి బయటకు రావాలంటూ కేకలేశారు. చంద్రబాబు, ఆయన భార్య మల్లిక, అమ్మ శాంతమ్మ ఇంటి తలుపుతీసి బయటికొచ్చారు. ఏంటని అడిగేలోపే.. ఖాళీ బీరు బాటిళ్లతో చంద్రబాబు, ఆయన భార్యపై దాడిచేశారు. చంద్రబాబు తీవ్రంగా గాయపడగా, మల్లికకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులు శనివారం తిరుపతి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిని చికిత్స నిమిత్తం రుయాస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ షేక్ షావలి తెలిపారు. దాడి చేసిన కుల్లాపై ఇదివరకే రౌడీషీట్ ఉందని.. అతడితోపాటు అనుచరులను త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.



తీవ్రంగా గాయపడ్డ చంద్రబాబు నాయుడు

6వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ చరిత్ హాస్పిటల్స్
AN EXCLUSIVE ENDOCRINE CENTRE
10-13-509ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ,
ఐసిఐసిఐ బ్యాంక్ పక్కవీధి, తిరుపతి
ఫోన్ : 2222177, 8008375568
ప్రజలకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, సహ డాక్టర్లకు, మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు
షుగర్, థైరాయిడ్ మరియు ఇతర హార్మోను సంబంధిత సమస్యలకు అత్యుత్తమ వైద్యసేవలను అందిస్తున్న
శ్రీ చరిత్ హాస్పిటల్స్
6 సం॥ పూర్తి చేసుకున్న శుభసందర్భంగా
డా॥ జె. కావ్య గారికి
హార్దిక శుభాకాంక్షలు
మా ప్రత్యేకతలు :
షుగర్, థైరాయిడ్ &
ఇతర హార్మోను
సంబంధిత సమస్యలను
చూడబడును.

డా॥ జె. కావ్య
M.D., D.M. (ENDO), AIIMS, KOCHI
With Best Compliments
డా॥ జె. దుర్గాప్రసాద్, MBBS, సీనియర్ కన్సల్టెంట్
డా॥ జె. కనకదుర్గ, MD (OBG),
కాన్పులు, గర్భకోశవ్యాధుల నిపుణులు, ల్యాపరోస్కోపిక్ సర్జన్
డా॥ జె. ప్రణవ్, M.B.B.S., (M.D. Gen. Medicine)
డా॥ జె. జయప్రభ, M.B.B.S., Jr. Resident (OBG), UK

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న దర్శనం



చంద్రగిరి, ఆగస్టు 24: శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 10.30 గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఊంజల్ సేవను కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్లు వెంకటస్వామి, మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు బాలాజిరంగాచార్యులు, శేషాద్రిచార్యులు, నారాయణాచార్యులు, పార్థసారథి, జమేదర్ చిరంజీవి పాల్గొన్నారు.

శుభస్వీకరణ



శ్రీమతి కె. ధనలక్ష్మీ గారు

జననం : 18.06.1963 మరణం : 14.08.2024

స్వస్తిశ్రీ క్రోధినామ సం॥ 14.08.2024 వ తేది బుధవారం మధ్యాహ్నం 2.50 ని॥లకు నా సతీమణి శ్రీమతి కె. ధనలక్ష్మీ గారు వైకుంఠప్రాప్తి చెందారు, మరుసటి రోజు దహనక్రియలు మరియు పాలాభిషేకం జరిగినవి. తదుపరి 25-08-2024 ఆదివారం ఉ॥ 10.00 గం॥లకు తిరుపతి, నరసింహతీర్థం రోడ్, మంచినీళ్ళగుంట వద్ద కర్మక్రియలు జరుగునని తెలియచేయడమైనది



డోర్. నెం. 4-4-755/A, నెహ్రూ నగర్, ఐ.యస్. మహల్ వెనుక,తిరుపతి
సెల్ : 97425 12020

ఇట్లు భర్త
కె. బాబు, టి.టి.డి, రిటైర్డ్
మరియు కుటుంబసభ్యులు

గురువర్యుల ఔదార్యం

● ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థికి ఆర్థిక సాయం

ఎర్రావారిపాలెం, ఆగస్టు 24: ట్రిపుల్ ఐటీలో సీటొచ్చినా కళాశాలకు వెళ్లలేని పేదరికంతో ఉన్న విద్యార్థికి గురువులే ఆర్థిక సాయం చేసి వెన్నుదన్నుగా నిలిచారు. దీంతో ఆ విద్యార్థి ఎట్టకేలకు ట్రిపుల్ ఐటీకి పయనమయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రావారిపాలెం మండలంలోని చెరుకువారిపల్లెకు చెందిన అనంత హిమకర్ అనే విద్యార్థి ఎర్రావారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాడు. ఉత్తమ ప్రతిభ కనబరచడంతో మండలం నుంచి ఈ విద్యార్థి మాత్రమే ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. చిన్నతనంలోనే తండ్రి శ్రీనివాసులు మరణించడంతో తల్లి సుజాత కూలి పనులు చేసి తన ఇద్దరు పిల్లను చదివిస్తుంది. అయితే రవాణా ఖర్చులతో పాటు కాలేజి యాజమాన్యం రూ.12 వేలు విలువ చేసే 10 జతల దుస్తులు, స్మార్ట్ ఫోన్, స్టేషనరీతో పాటు వసతి గదిలో ఉండేందుకు అవసరమైన సామగ్రి సిద్ధం చేసుకొని కాలేజీకి రావాలని వర్తమానం పంపారు. దిక్కుతోచని స్థితిలో హిమకర్ తల్లి ఉండగా, ఈ విషయం తెలుసుకున్న పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు గోవిందయ్య మిగతా ఉపాధ్యాయులకు హిమకర్ పేదరికాన్ని తెలియజేశారు. వెంటనే స్పందించిన చదువు చెప్పిన టీచర్లు రూ.15 వేలు శనివారం హిమకర్‌కు అందించి చక్కగా చదువుకోవాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి, ఉపాధ్యాయులు గోవిందయ్య, సదాశివరెడ్డి, జగదీష్‌ప్రసాద్, వెంకట్రమణ, అమరనాథ, ప్రభావతి, విజయలక్ష్మి, మునిరత్నం, హరినాథరెడ్డి, సురేంద్రలు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల ఔదార్యాన్ని గ్రామస్తులు ప్రశంసించారు.



విద్యార్థి హిమకర్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

చంద్రగిరి, ఆగస్టు 24: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న పర్సు టీటీడీ సెక్యూరిటీ సిబ్బందికి దొరకడంతో, ఆపర్సును ప్రయాణికుడికి అప్పగించారు. కావలి జిల్లాకు చెందిన మురళీకృష్ణారెడ్డి పీలేరులో తన బంధువుల ఇంటికి వెళ్లి తిరుపతికి ఆర్టీసీ బస్సులో వస్తుండగా తన పర్సును పోగొట్టుకున్నాడు. శ్రీనివాసమంగాపురంలో హోంగార్డుగా పనిచేస్తున్న కృష్ణమూర్తికి ఆ పర్సు దొరకడంతో కల్యాణ వెంకన్న ఆలయ జమేదర్ చిరంజీవికి అందజేశాడు. దీంతో జమేదర్ పర్సును తనిఖీ చేయగా, అందులో రూ.16 వేల నగదు, వివిధ రకాల కార్డులు ఉన్నాయి. ఆధార్ కార్డులో ఉన్న ఫోన్ నెంబర్‌కు కాల్ చేశారు. దీంతో ప్రయాణికుడు మురళీకృష్ణారెడ్డి ఆలయానికి వచ్చి జమేదర్ చిరంజీవిని కలవగా, హోంగార్డు కృష్ణమూర్తి చేతుల మీదుగా పర్సును ఆయనకు అందజేశారు. దీంతో మురళీకృష్ణారెడ్డి టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది నిజాయితీని అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.



ప్రయాణికుడికి పర్సును అప్పగిస్తున్న టీటీడీ సెక్యూరిటీ చిరంజీవి

అదుపు తప్పి వాహనం బోల్తా

● ఐదుగురికి గాయాలు



చంద్రగిరి, ఆగస్టు 24: చంద్రగిరి మండలం, పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిలో ముంగిలిపట్టు వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు మహారాష్ట్రకు చెందిన భక్తులు తిరుమల శ్రీవారి దర్శనానంతరం తుఫాన్ వాహనంలో మదురైకు వెళుతుండగా శనివారం సాయంత్రం అదుపు తప్పి బోల్తా పడి, హైవే రోడ్డు నుంచి 50 అడుగుల దూరంలో సర్వీసు రోడ్డులోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో ఎదురుగా ఓ లారీ నెమ్మదిగా వస్తుండటంతో పెను ప్రమాదం తప్పింది. ఈప్రమాదంలో కారులో ఉన్న కుర్బాబాయ్, గంగాసాగర్, దాత్రి, యమునాబాయ్, మనీష్ విఠల్‌లకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం హైవే అంబులెన్స్‌లో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చంద్రగిరి పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు పద్యపఠన పోటీలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వాగ్దేవి

రామచంద్రాపురం, ఆగస్టు 24: కమ్మకండ్రిగ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా శనివారం విద్యార్థులకు పద్యపఠన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్ల ఉమామహేశ్వర్ వేమన, సుమతి శతకాల్లోని పద్యాలను పాడి వినిపించారు. అనంతరం హెచ్‌ఎం వాగ్దేవి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిలీప్ కుమార్, లీలారాణి, విశ్వనాథ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అలరించిన శ్రీకృష్ణరాయబారం



'ఇలామంతు వధ' నిర్వహిస్తున్న దృశ్యం

రామచంద్రాపురం, ఆగస్టు 24: ఎన్ఆర్ కమ్మపల్లి మహాభారత ఉత్సవాల్లో భాగంగా శనివారం భాగవతారిణి సీతాలక్ష్మి వినిపించిన శ్రీకృష్ణ రాయబారం సభికులను ఆకట్టుకుంది. ఆలయంలో మూలమూర్తులకు తిరుమంజనం నిర్వహించి, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ఇలామంతు వధ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, జయలక్ష్మి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. సాయంత్రం ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవమూర్తుల ఊరేగింపు మేళతాళాల నడుమ జరిగింది. ఆలయ ధర్మకర్త రమేష్‌బాబు, రవికుమార్, ప్రధాన అర్చకులు హరి ఆచారి పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

రామచంద్రాపురం, ఆగస్టు 24: రామచంద్రాపురం మండలంలోని కుప్పం బాదూరు పశువైద్యశాల పరిధిలోని సీకేపల్లి పంచాయతీ చిట్టత్తూరు గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను పశు సంవర్ధకశాఖ సహాయకులు తారకరామా సిద్ధు వేశారు. ఆయన మాట్లాడుతూ పాడిరైతులు సంవత్సరానికి రెండుసార్లు పశువులకు తప్పనిసరిగా గాలికుంటువ్యాధి నివారణ టీకాలను వేయించి సంరక్షించుకోవాలని సూచించారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

పిచ్చాటూరు, ఆగస్టు24: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన పిచ్చాటూరుని జరిగింది. ఎస్ఐ వెంకటేశ్వర్లు కథనం మేరకు.. మండల కేంద్రమైన విజయపురానికి చెందిన మాబు,షరీఫ్ దంపతుల కుమార్తె దిల్షాద్(30)కు తమిళనాడులోని పులీయం తోపునకు చెందిన హుస్సేన్‌తో 15 ఏళ్ల క్రితం వివాహం అయింది. భర్తతో గొడవల కారణంగా దిల్షాద్ తరచూ అమ్మగారింటికి వచ్చేసేది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన అశోక్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇటీవల పిచ్చాటూరులో ఇల్లు అద్దెకు తీసుకుని సహ జీవనం సాగిస్తున్నారు. అశోక్‌కు ఇది వరకే పెళ్లయి పిల్లలు ఉన్నారు.అతను భార్య, పిల్లలతో ఉంటూ తరచూ దిల్షాద్ వద్దకు వచ్చి వెళ్లేవాడు.నాలుగు రోజులుగా అశోక్ రాకపోవడంతో దిల్షాద్ ఫోన్ చేసి గొడవ పడింది. తన భార్యకు కాన్పు డేట్ కావడంతో రాలేనని అశోక్ చెప్పాడు. గంటన్నర తరువాత ఫోన్ చేసినా దిల్షాద్ తీయకపోవడంతో పిచ్చాటూరుకు వెళ్లిగా ఇంటి తలుపు గడియ పెట్టి ఉంది. చుట్టుపక్కల వారి సాయంతో గడియ పగులగొట్టి చూడగా దిల్షాద్ ఉరి వేసుకుని కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఎస్ఐ తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అయితే తమ కుమార్తెను అశోక్ చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని దిల్షాద్ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, మృతురాలు దిల్షాద్‌కు ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

టిప్పర్, బైక్ ఢీ

● ఒకరి మృతి
● ఇద్దరికి తీవ్ర గాయాలు



గోపాలయ్య (ఫైల్ ఫొటో)

కోట, ఆగస్టు 24 : కోట మండలం కేశవరం, కొండుగుంట గ్రామాల సరిహద్దులో శనివారం తెల్లవారుజామున టిప్పర్, బైక్ ఢీకొన్న ఘటనలో కావలి గోపాలయ్య (55) మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు.. వాకాడు మండలం నెలిపూడికి చెందిన గోపాలయ్య తన కుమార్తె నవ్యతో కలసి శుక్రవారం విజయవాడకు వెళ్లారు. అక్కడ ఆ అమ్మాయి మెడిసెన్ పూర్తి చేసుకొని ఉన్నందున అక్కడ కళాశాలలో సర్టిఫికెట్లు తీసుకొని తిరిగి రైల్లో అర్ధరాత్రి దాటాక గూడూరుకు చేరుకున్నారు. అక్కడ నుంచి స్వగ్రామమైన నెలిపుడికి చేరుకునేందుకు ఎలాంటి వాహనాలు లేకపోవడంతో తన గ్రామంలోని సందీప్ అనే యువకుడిని బైక్ తీసుకొని గూడూరుకు రప్పించారు. అక్కడ నుంచి ఆ యువకుడితోపాటు తండ్రి, కూతురు బైక్‌లో గూడూరు నుంచి స్వగ్రామానికి వస్తున్నారు. కేశవరం, కొండుగుంట సమీపంలో ఉన్న చెరువు దగ్గర వేగంగా వస్తున్న టిప్పర్ బైక్‌ను కొట్టి వెళ్లిపోయింది. రక్తపు మడుగులో గోపాలయ్య, ఆయన కుమార్తె పవిత్ర, సందీప్ కొట్టుమిట్టాడుతుండగా అటువైపు వెళ్తున్న వాహనచోదకులు గుర్తించి 108 వాహనంలో గూడూరుకు తరలించగా గోపాలయ్య మార్గ మధ్యంలోనే మృతి చెందాడు. సందీప్‌ని నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి, పవిత్రను గూడూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తున్నారు. వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ పవన్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకొని గోపాలయ్య మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. బైక్‌ను ఢీకొట్టి వెళ్లిన టిప్పర్‌ను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. కుమార్తె మెడిసిన్ చదువు పూర్తిచేసి సర్టిఫికెట్లు తీసుకొని తండ్రితో సంతోషంగా ఇంటికి వస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరగడంతో నెలిపూడిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

ఏర్పేడు, ఆగస్టు 24: ఏర్పేడు మండలం కోబాక దళితవాడకు చెందిన గురవమ్మ(53) వడదెబ్బతో మృతి చెందింది. శనివారం ఉపాధి పనులకు వెళ్లిన ఆమె ఇంటికి వెళ్తూ మార్గ మధ్యంలో సొమ్మసిల్లి పడిపోయింది. కుటుంబ సభ్యులు రేణిగుంట వద్ద ఉన్న బాలాజీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురవమ్మ మృతి చెందింది.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.56 కోట్లు

తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.56 కోట్లు లభించింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శుక్రవారం లెక్కించి, శనివారం ఉదయం ప్రకటించింది. శుక్రవారం 69,098 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 34,707 మంది తలనీలాలు సమర్పించారు.

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణాష్టమి వేడుకల్లో గీతాంజలి విద్యార్థులు

భాకరాపేట, ఆగస్టు 24: భాకరాపేట గీతాంజలి ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణుల వేషధారణలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నృత్యాలతో అలరించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ గిరికుమార్ రెడ్డి, హెచ్‌ఎం స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హక్కులపై వినియోగదారులకు అవగాహన ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ నాగరాణి

భాకరాపేట, ఆగస్టు 24: వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ నాగరాణి అన్నారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో 'వినియోగదారుల సాధికారత' అనే అంశంపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవా సంస్థల సేవా లోపాల కారణంగా వినియోగదారుల హక్కులకు భంగం కలిగితే జిల్లా వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వం అలవరచుకోవాలన్నారు. జాతీయ వినియోగదారుల సమాఖ్య ఉపాధ్యక్షుడు హరిబాబు, జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి, కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మల్లిఖార్జున, సునంద, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నేడు వృద్ధాశ్రమానికి భూమి పూజ

భాకరాపేట, ఆగస్టు 24: చిన్నగొట్టిగల్లు మండలం రంగన్నగారిగడ్డ పంచాయతీ కొల్లాపురమ్మ ఆలయ సమీపంలో ఆదివారం వలసారెడ్డి శివప్రసాద్‌రెడ్డి కుటుంబసభ్యులు నిర్మిస్తున్న వృద్ధాశ్రమ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వృద్ధాశ్రమం 100 గదులతో 500 మందికి ఆశ్రయం కల్పించేలా సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

ఎమ్మెల్యే నానికి సన్మానం



ఎమ్మెల్యే నానీని సన్మానిస్తున్న రేషన్ షాప్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి సాల్మన్‌రాజు తదితరులు

తిరుచానూరు, ఆగస్టు 24: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీని శనివారం రేషన్ షాప్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రఘునాథ్ రిసార్ట్స్ వద్ద ఎమెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులను ప్రధాన కార్యదర్శి సాల్మన్‌రాజు పరిచయంచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి హేమలత, కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రారెడ్డి, కోటేశ్వర నాయుడు, సూర్యకుమారి, టౌన్, రూరల్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో క్రికెటర్ ఉమేష్‌యాదవ్



తిరుచానూరు, ఆగస్టు 24: తిరుచానూరు పద్మావతి అమ్మవారిని శనివారం ప్రముఖ భారత క్రికెట్ ఆటగాడు ఉమేష్ యాదవ్ దర్శించుకున్నారు. డిప్యూటీ ఈవో గోవిందరాజన్ ఆయనకు స్వాగతంపలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు ఆయనకు వేదాశ్వీరచనం ఇచ్చి, తీర్థప్రసాదాలు అందజేశారు.

శాస్త్రోక్తంగా అంకురార్పణ

రామచంద్రాపురం, ఆగస్టు 24: రామాపురం గోవర్ధనగిరిపై వెలసిన చిన్మయ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు నాందిగా శనివారం సాయంత్రం అంకురార్పణ శాస్త్రోక్తంగా జరిగింది. రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి మూలమూర్తులకు తిరుమంజనం నిర్వహించి, ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం ఊంజల్‌సేవ, ఉత్సమూర్తుల ఊరేగింపు జరిగింది. అనంతరం వేద పండితులు పుట్టకు పూజలు నిర్వహించి మన్ను సేకరించారు. నవపాలికల్లో అంకురాలను మొలకెత్తించారు.

నేడు ధ్వజారోహణం : బ్రహ్మోత్సవాలకు నాందిగా ఆదివారం ఉదయం 8.45గంటలకు ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించనున్నట్లు చిన్మయమిషన్ కార్యదర్శి మబ్బు సూర్యనారాయణరెడ్డి తెలిపారు. 26న కల్యాణం, గరుడసేవ, 27న ఉట్లోత్సవం, చక్రస్నానం, శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

రామచంద్రాపురం, ఆగస్టు 24: రాయలచెరువు కట్ట శ్రీశక్తిపీఠంలో ఆదివారం ఉదయం 9గంటలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పీఠం కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రముఖ వైద్యనిపుణులు రోజారమణి బృందం వైద్యసేవలు అందిస్తారని ఆయన తెలిపారు.

సీహెచ్‌సీలో డీసీహెచ్‌ఎస్ తనిఖీ



రికార్డులను తనిఖీ చేస్తున్న ఆనందమూర్తి

చంద్రగిరి, ఆగస్టు 24: చంద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆనందమూర్తి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్, పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.6 లక్షల విరాళం



చెక్కు అందిస్తున్న సునీల్‌కుమార్

ఐరాల(కాణిపాకం), ఆగస్టు 24: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదానానికి శనివారం దాతలు రూ.6 లక్షలు విరాళంగా అందించారు. బెంగళూరుకు చెందిన పి.బాబు రూ.5లక్షలు, తిరుపతి జిల్లా దామలచెరువుకు చెందిన మండుటి సునీల్ కుమార్ రూ.లక్ష ఇన్‌చార్జి ఈవో వాణికి అందజేశారు. దాతలకు ఆమె స్వామి దర్శనం ఏర్పాటు చేశారు. దర్శనానంతరం వేదాశీర్వాద మండపంలో ఆశీర్వదించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందించారు. సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు విఘ్నేష్, రవి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, VANGAPATTU KIRAN KUMAR, S/o VANGAPATTU KRISHNAN, residing at 11-115, Vijaya Shankar Colony, Yogimallavaram, Tiruchanoor, Tirupati Rural, Tirupati, Andhra Pradesh - 517503, have changed my name to KIRAN KUMAR KRISHNEN with effect from 24th August 2024. Hereafter, I shall be known as KIRAN KUMAR KRISHNEN for all purposes.
AJT - 4226

FLATS FOR SALE
Chinna Residency, 2 BHK flats for sale. Occupation in 1 Month. Only few flats available. Near Mallamugunta, Tirupati. Cont. : 9642404799, 7416913440
AJT - 4224

TO-LET
తిరుమల బైపాస్, నియర్ కొర్లగుంట జంక్షన్, తిరుపతి నందు 5 అంతస్తుల కమర్షియల్ భవనం మొత్తం 5,000 Sq.Fts. ఆఫీసులకు షాపులకు బాడుగకు ఇవ్వబడును. సంప్ర. : 98484 30736.
AJT - 4225

RHEUMATOLOGY
డా.పి. దామోదరం, MD., DM (NIMS) రుమటాలజిస్ట్ - కీళ్లవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజి సెంటర్, Opp: SBH Bank, జయనగర్, తిరుపతి. సెల్: 9391344644, 7702322499
AJT-196766

రూ.50,000/-ల కమిషన్
ఏర్పేడు-శ్రీకాళహస్తి మార్గంలో IISER వెనుక ఉన్న (30'x50') 1500 చ.అడుగుల రస్ట్ పేసింగ్, తుడా అప్రూవ్ హౌస్ ప్లాట్‌ను 16 లక్షలకు అమ్మించి రూ.50,000/-ల ఏజెంట్ కమిషన్‌ను పొందండి. సం.ప్ర. 83090 73928, 98855 09921
AJT-4179

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 196762

మధువర్షిణి మ్యారేజెస్
■ గత 21 సం॥లుగా అన్ని కులముల వారికి 1వ, 2వ పెండ్లి సంబంధములు కుదుర్చుచున్న అగ్రగామి సంస్థ. సంప్ర॥ తోట రవినాయుడు, మధువర్షిణి మ్యారేజెస్, ఒంగోలు. సెల్ : 93921 92193
AJO-200058

WANTED
ప్రముఖ సంస్థ తయారు చేయు ఉత్పత్తుల కమీషన్ పద్ధతిపై మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, నిరుద్యోగ యువతీ, యువకులు, డ్వాక్రా సంఘం లీడర్లు కావలెను. సంప్ర. : 93477 82207
AJT - 187479

GYNAECOLOGY
గత 19 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిరా క్లినిక్‌లో సేవలందించిన డా॥యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్, డా. ఎం.మమత, MBBS, MD (OBG) స్త్రీల వైద్య నిపుణులు, ఇందిర హాస్పిటల్, స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల, శివశక్తి కళ్యాణమండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. సంప్ర. : 0877-2222606, 73375 56382
AJT - 196767

WANTED
తిరుపతి, తిరుమల బైపాస్ రోడ్‌లోని ప్రముఖ Tejaswini మెడికల్ షాప్ నందు పని చేయుటకు అసిస్టెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Ph:9032265265
AJT - 4175

ప్లాట్స్ అమ్మబడును
రూ.1,99,000/-లకే టీటీడీ వెంకటేశ్వర స్వామి గుడి, అప్పలాయగుంట దగ్గర/ పాపానాయుడు పేట ప్రపంచ ప్రసిద్ధి చెందిన శివుని గుడి దగ్గర 20 అం॥ల ప్లాట్ సైట్, విద్యుత్ సదుపాయాలతో అమ్మ బడును. సం.ప్ర. సెల్: 83090 97277
AJT-187385

LEASE / RENT
తిరుపతి పెద్దకాపు లే అవుట్ నందు సుమారు 3700 చ.అ. గల భవనం గోడౌన్/కమర్షియల్ ఉపయోగములకు వీలుగా అద్దెకు/లీజుకు ఇవ్వబడును. సంప్ర. : 94908 44434, 63018 00764
AJT - 4216

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, ట్రస్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 198062

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k.
Ph: 9160900024, 9640400073 AJH-16356

TO-LET
★ తిరుపతి, మంగళం రోడ్‌లో RTO ఆఫీసు దగ్గరలో, విష్ణు హోమ్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.104, 3BHK ఫ్లాట్ అద్దెకు కలదు. కార్ పార్కింగ్, ఈస్ట్ ఫేసింగ్. Ph: 8142084239 AJH-529

WANTED
తిరుపతిలో లాడ్జి నందు పనిచేయుటకు 1) రిసెప్షనిస్టు కావలెను. కంప్యూటర్, డ్రైవింగ్ అనుభవం కలిగి వుండవలెను. 2) ఇంటి పని, వంట పని చేయుటకు ఆడవారు కావలెను. ఉచిత భోజనము, వసతి, ఆకర్షణీయమైన జీతము. సంప్ర. : 98490 46681
AJT - 196768

PLOT FOR SALE
TUDA Approved Plots, Near Taduku, Puttur, 30x40, 5 Lakhs only. Cont. : 98492 84874
AJT - 2013

TOLET
శ్రీకాళహస్తి పెండ్లి మండపం, కోనేరు వద్ద 3 అంతస్తుల కమర్షియల్ భవనం, 12000 చ.అ. హాస్పిటల్స్‌కు, మాల్స్‌కు అనుకూలము. శ్రీ సుబ్రమణ్యేశ్వర ఆయిల్ ట్రేడర్స్. 94402 00349, 81217 53557
AJT - 4223

DIABETOLOGIST
Reva Diabetes Clinic, Best Diabetes Physican in Tirupati. Dr. Rekha Kattula, MBBS, DFM (RCGP,UK), F.Diab (M.Sc. Diabetes, UK), 18-3-60/C4, Khadi Colony, TPT, 63016 32678
AJT - 187466

COMPUTERS
Software Development, Web Design, Student Intriem projects. for Appointment ROHITH MEDHAJ PVT. LTD. #1, IInd Floor, Krishna Complex, Tirupati. 9390221409
AJT - 4203

WANTED ACCOUNTS ASSISTS
B.Com/M.Com graduates with Tally & MS Offie to work at Auditor's office,Chittoor- M.Keasavulu Naidu, Auditor, Chittoor Cell:9440737757
AJT - 4477

WANTED
శ్రీ వెంకటశివ ఫుట్‌వేర్, తీర్థకట్టవీధి, తిరుపతి నందు పనిచేయుటకు అనుభవం గల వారికి (జీతం 12 వేలు), కొత్తవారికి (జీతం 9 వేలు), ఆసక్తిగల వారు సంప్ర. : 83412 36954, 93462 50782
AJT - 4218

వాటర్ ప్రూఫింగ్
» స్లాబ్ లీకేజ్‌లు, బాత్రూమ్ లీకేజీలు, వాటర్ ట్యాంక్ లీకేజీలు, గోడ చెమ్మలకు పగలకొట్టకుండా గ్యారెంటీగా వర్క్ చేయబడును. సంప్రదించండి. సెల్ : 93465 40767
AJB -194908

అరుణోదయ వాటర్ ప్రూఫింగ్
★ రూఫ్, బాత్ రూమ్స్, స్లాబ్, బిల్డింగ్, సైడ్‌వాల్స్, ట్యాంక్ లీకేజీలను క్వాలిటీ కెమికల్స్‌తో అనుభవం గల వర్కర్స్‌తో టెక్నికల్‌గా 8 సం.ల గ్యారంటీతో చేయబడును. Ph: 9642959455 AJH-528

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, బట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

జాప్యం లేకుండా భక్తులను
దర్శనానికి అనుమతించండి


క్యూకాంప్లెక్స్‌లను పరిశీలిస్తున్న వెంకయ్య చౌదరి

తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): కంపార్టుమెంట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా భక్తులను దర్శనానికి అనుమతించాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. శనివారం తెల్లవారుజామున తిరుమలలో ఆయన విస్తృత తనిఖీలు చేశారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్-1, కృష్ణతేజ సర్కిల్, నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు, క్యూలైన్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై ఆయన భక్తులకు అవగాహన కల్పించారు. కంపార్టుమెంట్లలో వడ్డించిన ఉప్మా చాలా రుచికరంగా ఉందని భక్తులు అదనపుఈవోకు చెప్పి ఆనందాన్ని వ్యక్తం చేశారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో తాగునీరు, అన్నప్రసాదాలు, పాలు అందించే విధానాన్ని పరిశీలించి, కంపార్టుమెంట్ల వెలుపల ఉన్న బోర్డులపై భక్తులకు అందించే ఆహార పానీయాలు, సమయాలను పేర్కొనాలని అధికారులను ఆదేశించారు. కంపార్టుమెంట్లలో మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. కృష్ణతేజ సర్కిల్ వద్ద భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించే మార్గాల వద్ద కొందరు ప్రైవేట్ ట్యాక్సీ, జీప్ డ్రైవర్లు అడ్డంగా పార్కింగ్ చేయడాన్ని గమనించి, డ్రైవర్లను హెచ్చరించాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి అనధికారిక పార్కింగ్ నివారించేందుకు, స్థానిక పోలీసులతో చర్చలు జరపాలని టీటీడీ విజిలెన్స్ అధికారులను వెంకయ్య చౌదరి ఆదేశించారు.

దివ్యదర్శన టోకెన్ల జారీ కేంద్రం తనిఖీ

తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్‌లో ఉన్న దివ్యదర్శనం, ఎస్‌ఎస్‌డీ టోకెన్ల జారీ కేంద్రాన్ని శనివారం టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పరిశీలించారు. అలిపిరి వద్ద భక్తులకు గతంలో జారీ చేసిన దివ్యదర్శనం టోకెన్లను తిరిగి ప్రారంభించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అనంతరం ఎస్‌ఎస్‌డీ టోకెన్ల జారీ ప్రక్రియను, క్యూలైన్లను, ఎస్వీబీసీ మాస్టర్ కంట్రోల్ రూమ్‌ను, ఎస్వీబీసీ పాత పరిపాలన భవనాన్ని పరిశీలించారు. భక్తులకు మరింత సౌకర్యంగా టోకెన్లు జారీ చేయడానికి శాశ్వత క్యూలైన్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తర్వాత అలిపిరి పాదాల మండపం వద్ద గతంలో జారీ చేసిన దివ్యదర్శనం టోకెన్ల కేంద్రాన్ని, టీటీడీ జలప్రసాదాన్ని, లగేజీ కౌంటర్లను కూడా పరిశీలించి పలు సూచనలు చేశారు. జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సీఈ నాగేశ్వరరావు, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్‌కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.



తిరుపతి

అక్టోబరు 4 నుంచి 12 వరకు
శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు: టీటీడీ ఈవో


అధికారులతో సమీక్షిస్తున్న టీటీడీ ఈవో శ్యామలరావు

తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మంతో కలిసి ఆయన టీటీడీలో అన్ని విభాగాల అధికారులతో తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ.. పెరటాశి(తిరుమల శనివారాలు) మాసం కూడా జతకానున్న నేపథ్యంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, టీటీడీలోని అన్ని విభాగాల అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. 4వ తేదీన ధ్వజారోహణం ఉంటుందని, ఆరోజున సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. ఉదయం 8నుంచి 10 గంటల వరకు, రాత్రి 7నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయని తెలిపారు. గరుడ వాహనసేవ మాత్రం సాయంత్రం 6.30 గంటలకు మొదలవుతుందన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా తిరుమల శ్రీవారి ఆలయంలో పలు ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు చేశామని తెలిపారు. సుమారు ఏడు లక్షల లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచుతామన్నారు. టీటీడీ విజిలెన్స్, జిల్లా పోలీసులతో పటిష్ఠ భద్రతాఏర్పాట్లు చేస్తామన్నారు. గరుడసేవకు ప్రత్యేకంగా అదనపు భద్రతను కల్పిస్తామన్నారు. నిత్యం కామన్ కమాండ్ సెంటర్ ద్వారా భద్రతను పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల, తిరుపతిలో ఇంజనీరింగ్ పనులు వేగంగా చేస్తున్నామని, భక్తులకు ఆకట్టుకునేలా విద్యుత్ అలంకరణలు ఉంటాయన్నారు. వాహనసేవలు వీక్షించేందుకు మాడవీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాట్లు చేస్తామన్నారు. అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు కాటేజీల దాతలకు గదుల కేటాయింపు రద్దు చేసినట్టు వెల్లడించారు. తిరుమలలో వసతి లభించని భక్తులు తిరుపతిలోనే బస పొందాలన్నారు. కల్యాణకట్ట, మినీకల్యాణకట్టల్లో క్షురకులు నిరంతరాయంగా భక్తులకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించి అదనపు సిబ్బంది ఏర్పాటు చేసినట్టు వివరించారు. నిరంతరాయంగా అన్నప్రసాదాల వితరణ జరుగుతుందన్నారు. సరిపడ వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. బ్రహ్మోత్సవాల్లో దాదాపు 4 వేల మంది శ్రీవారి సేవకులు సేవలందిస్తారని తెలిపారు. ఎప్పటిలానే ఫొటో ఎగ్జిబిషన్, ఫల పుష్ప ప్రదర్శనశాల, ఆయుర్వేద, శిల్ప ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి కళాబృందాలు వచ్చి వాహనసేవల్లో ప్రదర్శనలు ఇస్తాయని చెప్పారు. గరుడసేవ రోజున ఘాట్‌రోడ్డులో ద్విచక్రవాహనాల రాకపోకలను రద్దుచేశామన్నారు. అలిపిరి పాత చెక్‌పోస్టు, శ్రీవారిమెట్టు వద్ద ద్విచక్రవాహనాల పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేస్తామన్నారు. మాడవీధుల్లో కార్నర్ పాయింట్స్‌లో అదనంగా భక్తులు వాహనసేవలు దర్శించే అంశంపై పరిశీలన చేస్తామని ఓ ప్రశ్నకు ఈవో బదులిచ్చారు.

తిరుమలలో నీటి లభ్యతపై అపోహలు వద్దు

- భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు: ఈవో

తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు నీటి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్టు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఆయన శనివారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ.. తిరుమలలోని కుమారధార, పసుపుధార, పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం డ్యాముల్లో గతేడాది ఇదే సమయానికి దాదాపు 6 వేల లక్షల గ్యాలన్ల నీరు ఉండగా, ప్రస్తుతం 4,592 లక్షల గ్యాలన్లు ఉందన్నారు. తిరుపతి, తిరుమల నీటి అవసరాలకు ఉపయోగపడే తిరుపతిలోని కల్యాణి డ్యాంలో గతేడాది 14,794 లక్షల గ్యాలన్ల నీరు ఉండగా, ప్రస్తుతం 5,608 లక్షల గ్యాలన్లు ఉందన్నారు. ప్రస్తుతం తిరుపతి, తిరుమలలో ఉన్న ఈ నీరు క్రమపద్ధతిలో వినియోగించుకోవడం ద్వారా, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అదనపు నీటి అవసరాలతో సహా 130 రోజుల వరకు అంటే డిసెంబరు నెలాఖరు వరకు సరిపోతుందని వివరించారు. ఆగస్టు 22న తిరుపతి మున్సిపల్ కమిషనర్, సోమశిల ప్రాజెక్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో చర్చించామన్నారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ కల్యాణిడ్యాం నుంచి 5 ఎంఎల్‌డీ (11 లక్షల గ్యాలన్లు) నీటిని అదనంగా సరఫరా చేయడానికి అంగీకరించారని, దీంతో అదనంగా మరో నెల రోజుల పాటు తిరుమల నీటి అవసరాలు తీరుతాయని తెలిపారు. కైలాసగిరి రిజర్వాయర్ నుంచి మరో 10 ఎంఎల్‌డీ నీరు తిరుపతికి సరఫరా కానుందన్నారు. తిరుపతికి నీటి సరఫరాను పెంచడానికి అదనపు పైప్‌లైన్ వేయడానికి టీటీడీ రూ.40 కోట్లు మంజూరు చేసిందని, ఇందుకు గాను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు మొదటి విడతగా టీటీడీ రూ.5.62 కోట్లను విడుదల చేసిందని చెప్పారు. అదనపు పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను కోరామన్నారు. తద్వారా తిరుపతి నుంచి తెలుగుగంగ నీరు తిరుమలకు సరఫరా చేయడానికి వీలవుతుందని తెలిపారు. ఈలోగా వర్షాలు బాగా కురిస్తే ఎలాంటి సమస్య ఉండదన్నారు. అంతకుముందు నీటి సరఫరా అంశాలతో ఇంజనీరింగ్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఈవో సమీక్షించారు.

'బుల్లెట్' విజయవంతం కావాలని కోరుకున్నా

- నటుడు రాఘవ లారెన్స్



తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యో): తన తమ్ముడు ఎల్విన్ నటించిన 'బుల్లెట్' చిత్రం విజయవంతం కావాలని శ్రీవారిని ప్రార్థించినట్టు ప్రముఖ కొరియోగ్రాఫర్, హీరో రాఘవ లారెన్స్ తెలిపారు. ఎల్విన్‌తోపాటు శనివారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు లారెన్స్ మాట్లాడుతూ.. బుల్లెట్ చిత్రం షూటింగ్ పూర్తయిందన్నారు. ఆ చిత్రంలో తాను కూడా గెస్ట్ రోల్ చేశానన్నారు. ఈక్రమంలో స్వామి ఆశీస్సుల కోసం తమ్ముడిని తిరుమలకు తీసుకువచ్చానన్నారు. ఎప్పుడు తిరుమలకు వచ్చినా మనసుకు తృప్తిగా ఉంటుందన్నారు. అలాగే ఇటీవల తాను చెన్నైలో ప్రారంభించిన సోషల్ సర్వీస్ అద్భుతంగా ముందుకు సాగుతోందన్నారు. అందుకే స్వామికి థ్యాంక్స్ చెప్పేందుకు తిరుమలకు వచ్చానన్నారు.

పదిమంది ఎర్ర స్మగ్లర్ల అరెస్ట్


పట్టుబడ్డ స్మగ్లర్లతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

మంగళం, ఆగస్టు 24: అలిపిరి మార్గంలోని చెర్లోపల్లి వద్ద 10 మంది స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్ఎస్సై విష్ణువర్ధన్ కుమార్ టీమ్ తిరుపతి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం చెర్లోపల్లి వద్ద వీరికి కొంతమంది కారులోంచి దిగుతూ కనిపించారు ఎర్రచందనం కోసం అడవుల్లోకి వెళ్తున్నట్టు గుర్తించారు. వెంటనే అదుపులోకి తీసుకుని వారి నుంచి గొడ్డళ్లు, కారు, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. తిరువణ్ణామలై జిల్లాకు చెందిన బాబు, బాల మురుగన్, ప్రభు, కందస్వామి, రమేష్, కృష్ణమూర్తి, మణికంఠ, కార్తీ, రామ్‌కుమార్, రజనీకాంత్‌లు పట్టుబడినవారిలో ఉన్నారు. పారిపోయిన మరొకరికోసం గాలిస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ సురేష్‌కుమార్ వీరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


జిల్లా సమాచార శాఖ
సహాయ పౌర సంబంధాల అధికారిగా గోపి

తిరుపతి(విద్య), ఆగస్టు 24: జిల్లా సమాచార శాఖ సహాయ పౌర సంబంధాల అధికారిగా గోపి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఆయన కడప జిల్లా ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పదోన్నతి పొందారు.. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆర్టీసీ బస్టాండులో మందుబాబు వీరంగం

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 24: ఆర్టీసీ బస్టాండులో చెన్నైకి చెందిన ఒక మందుబాబు శనివారం చెలరేగిపోయాడు. దీంతో ప్రయాణికులు ఈస్ట్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. వచ్చి ఆరా తీసేలోగా నిందితుడు తప్పించుకున్నాడని ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు.

ఏసీబీ అదనపు ఎస్పీ బాధ్యతల స్వీకరణ


విమలకుమారి

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 24: తిరుపతి అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అదనపు ఎస్పీగా విమలకుమారి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో తిరుపతి క్రైం, తిరుమల అదనపు ఎస్పీగా, మహిళా స్టేషన్ డీఎస్పీగా, శ్రీసిటీలోనూ పనిచేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు కోసం డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నడక మార్గంలో హడలెత్తించిన జెర్రిపోతు


పట్టుబడిన పాము

తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): అలిపిరి నడక మార్గంలో శనివారం ఓ జెర్రిపోతు పాము భక్తులను హడలెత్తించింది. మార్గంలోని ఎన్‌ఎస్ టెంపుల్ వద్దకు సుమారు ఆరు అడుగుల పొడవైన జెర్రిపోతు మెట్లపైకి వచ్చింది. దీనిని గమనించిన భక్తులు భయంతో కేకలు వేస్తూ అక్కడి నుంచి దూరంగా వెళ్లిపోయారు. సమీపంలో ఉన్న భద్రతా సిబ్బంది పాములు పట్టే టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగి భాస్కర్ నాయుడికి సమాచారం ఇచ్చారు. వెంటనే అయన అక్కడికి చేరుకుని పామును చాకచక్యంగా పట్టుకోవడంతో భక్తులు ఊపిరిపీల్చుకున్నారు. పట్టుబడిన పామును దట్టమైన అడవిలో విడిచిపెట్టారు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE - TIRUPATI

I.A.No. 22/2024
O.S.No. 315/2015

S.Chandramma ... Petitioner / Plaintiff
Vs
A.Anand (Died) & Others
- Respondents / Defendants

I.A. Notices to Respondents / Defendants No. 2,3 and 4

R-2, K.Rajagopal, S/o K. Subramanyam, D.No. 9-4-189, S.T.V. Nagar, Tirupati, Tirupati (Dist.)
R-3 : K.Guruprasad, S/o Gurumurthy, D.No. 16-622/C, Seshappa Thota, Madanapalli
R-4 : K.Suresh Babu, S/o K. Gurumurthy, D.No. 16-622/C, Seshappa Thota, Madanapalle.

The plaintiff filed th above suit for specific performance against the defendants. The above case is posted on 02-09-2024 at 10.30 a.m. in the above court for your appearance and raise objections if any either in person or through your advocate otherwise the matter will be decided on the records available in the case.

Hearing Date : 02-09-2024
GALLA SUDARSHAN RAO, B.Sc., B.L.
Advocate for Petitioner / Plaintiff, Tirupati

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE - TIRUPATI

I.A.No. 21/2024
O.S.No. 315/2015

S.Chandramma ... Petitioner / Plaintiff
Vs
A.Anand (Died) & Others
- Respondents / Defendants

I.A. Notices to Respondents / Defendants No. 2,3 and 4


R-2, K.Rajagopal, S/o K. Subramanyam, D.No. 9-4-189, S.T.V. Nagar, Tirupati, Tirupati (Dist.)
R-3 : K.Guruprasad, S/o Gurumurthy, D.No. 16-622/C, Seshappa Thota, Madanapalli
R-4 : K.Suresh Babu, S/o K. Gurumurthy, D.No. 16-622/C, Seshappa Thota, Madanapalle.

The plaintiff filed th above suit for specific performance against the defendants. The above case is posted on 02-09-2024 at 10.30 a.m. in the above court for your appearance and raise objections if any either in person or through your advocate otherwise the matter will be decided on the records available in the case.

Hearing Date : 02-09-2024
GALLA SUDARSHAN RAO, B.Sc., B.L.
Advocate for Petitioner / Plaintiff, Tirupati











'బుల్లెట్' విజయవంతం కావాలని కోరుకున్నా
నటుడు రాఘవ లారెన్స్



తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): తన తమ్ముడు ఎల్విన్ నటించిన 'బుల్లెట్' చిత్రం విజయవంతం కావాలని శ్రీవారిని ప్రార్థించినట్టు ప్రముఖ కొరియోగ్రాఫర్, హీరో రాఘవ లారెన్స్ తెలిపారు. ఎల్విన్‌తో పాటు శనివారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు లారెన్స్ మాట్లాడుతూ.. బుల్లెట్ చిత్రం షూటింగ్ పూర్తయిందన్నారు. ఆ చిత్రంలో తాను కూడా గెస్ట్ రోల్ చేశానన్నారు. ఈక్రమంలో స్వామి ఆశీస్సుల కోసం తమ్ముడిని తిరుమలకు తీసుకువచ్చానన్నారు. ఎప్పుడు తిరుమలకు వచ్చినా మనసుకు తృప్తిగా ఉంటుందన్నారు. అలాగే ఇటీవల తాను చెన్నైలో ప్రారంభించిన సోషల్ సర్వీస్ అద్భుతంగా ముందుకు సాగుతోందన్నారు. అందుకే స్వామికి థ్యాంక్స్ చెప్పేందుకు తిరుమలకు వచ్చానన్నారు.

తిరుమలలో నీటి లభ్యతపై అపోహలు వద్దు
ఈవో శ్యామలరావు

తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు నీటి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్టు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఆయన శనివారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ.. తిరుమలలోని కుమారధార, పసుపుధార, పాపవినాశనం, ఆకాశ గంగ, గోగర్భం డ్యాముల్లో గతేడాది ఇదే సమయానికి దాదాపు 6 వేల లక్షల గ్యాలన్ల నీరు ఉండగా, ప్రస్తుతం 4,592 లక్షల గ్యాలన్లు ఉందన్నారు. తిరుపతి, తిరుమల నీటి అవసరాలకు ఉపయోగపడే తిరుపతిలోని కల్యాణి డ్యాంలో గతేడాది 14,794 లక్షల గ్యాలన్ల నీరు ఉండగా, ప్రస్తుతం 5,608 లక్షల గ్యాలన్లు ఉందన్నారు. ప్రస్తుతం తిరుపతి, తిరుమలలో ఉన్న ఈ నీరు క్రమపద్ధతిలో వినియోగించుకోవడం ద్వారా, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అదనపు నీటి అవసరాలతో సహా 130 రోజుల వరకు అంటే డిసెంబరు నెలాఖరు వరకు సరిపోతుందని వివరించారు. ఆగస్టు 22న తిరుపతి మున్సిపల్ కమిషనర్, సోమశిల ప్రాజెక్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో చర్చించామన్నారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ కల్యాణిడ్యాం నుంచి 5 ఎంఎల్‌డీ (11 లక్షల గ్యాలన్లు) నీటిని అదనంగా సరఫరా చేయడానికి అంగీకరించారని, దీంతో అదనంగా మరో నెల రోజుల పాటు తిరుమల నీటి అవసరాలు తీరుతాయని తెలిపారు. కైలాసగిరి రిజర్వాయర్ నుంచి మరో 10 ఎంఎల్‌డీ నీరు తిరుపతికి సరఫరా కానుందన్నారు. తిరుపతికి నీటి సరఫరాను పెంచడానికి అదనపు పైప్‌లైన్ వేయడానికి టీటీడీ రూ.40 కోట్లు మంజూరు చేసిందని, ఇందుకు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు మొదటి విడతగా టీటీడీ రూ.5.62 కోట్లను విడుదల చేసిందని చెప్పారు. అదనపు పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను కోరామన్నారు. తద్వారా తిరుపతినుంచి తెలుగుగంగ నీరు తిరుమలకు సరఫరా చేయడానికి వీలవుతుందని తెలిపారు. ఈలోగా వర్షాలు బాగా కురిస్తే ఎలాంటి సమస్య ఉండదన్నారు. అంతకుముందు నీటి సరఫరా అంశాలతో ఇంజనీరింగ్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఈవో సమీక్షించారు.

ఏసీబీ అదనపు ఎస్పీ బాధ్యతల స్వీకరణ



విమలకుమారి

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 24: తిరుపతి అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అదనపు ఎస్పీగా విమలకుమారి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో తిరుపతి క్రైం, తిరుమల అదనపు ఎస్పీగా, మహిళా స్టేషన్ డీఎస్పీగా, శ్రీసిటీలోనూ పనిచేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు కోసం డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే తమకు పిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా సమాచార శాఖ సహాయ పౌర సంబంధాల అధికారిగా గోపి

తిరుపతి(విద్య), ఆగస్టు 24: జిల్లా సమాచార శాఖ సహాయ పౌర సంబంధాల అధికారిగా గోపి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఆయన కడప జిల్లా ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పదోన్నతి పొందారు.. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పదిమంది ఎర్ర స్మగ్లర్ల అరెస్ట్



తిరుపతి మంగళం, ఆగస్టు 24: అలిపిరి మార్గంలోని చెర్లోపల్లి వద్ద 10 మంది స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్ఎస్సై విష్ణువర్థన్ కుమార్ టీమ్ తిరుపతి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం చెర్లోపల్లి వద్ద వీరికి కొంతమంది కారులోంచి దిగుతూ కనిపించారు. ఎర్రచందనం కోసం అడవుల్లోకి వెళ్తున్నట్టు గుర్తించారు. వెంటనే అదుపులోకి తీసుకుని వారి నుంచి గొడ్డళ్లు, కారు, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. తిరువణ్ణామలై జిల్లాకు చెందిన బాబు, బాల మురుగన్, ప్రభు, కందస్వామి, రమేష్, కృష్ణమూర్తి, మణికంఠ, కార్తీ, రామ్‌కుమార్, రజనీకాంత్‌లు పట్టుబడినవారిలో ఉన్నారు. పారిపోయిన మరొకరికోసం గాలిస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ సురేష్‌కుమార్ వీరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

నాయుడుపేట టౌన్, ఆగస్టు 24: నాయుడుపేట-నరసారెడ్డికండ్రిగ జాతీయ రహదారి సమీపంలో స్కూటర్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో డిప్లొమా విద్యార్థులకు గాయాలు అయినట్లు అర్బన్ సీఐ బాబి తెలిపారు. శుక్రవారం రాత్రి సూళ్లూరుపేటకు చెందిన విద్యార్థులు గూడూరు నుంచి మోటారు సైకిల్‌పై వస్తుండగా మార్గమధ్యలో నరసారెడ్డికండ్రిగ సమీపంలోకి రాగానే ట్రాక్టర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వరుణ్, శ్రీధర్, సునీల్‌కు గాయాలయ్యాయి. 108 సిబ్బంది వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యసేవలకై నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలి

సూళ్లూరుపేట, ఆగస్టు 24: కోల్‌కతాలో కామాంధుల చేతిలో బలైన వైద్యు రాలు కుటుంబ సభ్యులను న్యాయం చేయాలని వీఎస్ ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళా శాల విద్యార్థులు శనివారం ర్యాలీ చేశారు. కళాశాలకు చెందిన మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో షార్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శన చేసి మానవహారం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ఎల్‌బీ శంకర్ శర్మ మాట్లాడుతూ మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి నిందితులను కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విక్టోరియా రాణి, అధ్యాపకులు ఉషారాణి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌లకు తెలియకుండా అభివృద్ధి పనులా ?

చిట్టమూరు, ఆగస్టు 24: సర్పంచ్‌లకు తెలియకుండా పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నారని పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం చిట్టమూరు స్త్రీ సంక్షేమ భవనంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. టీడీపీ నాయకులు ఇసుక, గ్రావెల్, మట్టి మాఫియాగా మారారని కొందరు ఎంపీటీసీ సభ్యులు ప్రస్తావించారు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను, వెలుగు కార్యాలయంలో వీవోఏలను తొలగించారని నిలదీశారు. ఇరిగేషన్, వెలుగు, ఆర్అండ్‌బీ, ఫారెస్టు, విద్యుత్ శాఖల అధికారులు సమావేశానికి రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాలెద్, జడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య, తహసీల్దార్ ప్రసాద్, ఈవోపీఆర్‌డీ మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.

పారిశుధ్యం, నీటి వసతులపై దృష్టి పెట్టండి

వాకాడు, ఆగస్టు 24 : గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి వసతులపై దృష్టి పెట్టాలని ఎంపీపీ కొడవలూరు అనసూయమ్మ సూచించారు. శనివారం స్త్రీశక్తి భవనంలో మండల సమావేశం నిర్వహించారు. ఆమె ఆయా శాఖల అధికారుల పరిధిలో జరిగిన పురోగతిని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ తీర ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్ అందేలా చూడాలన్నారు. సమావేశానికి పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దారు రామయ్య, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, నిర్మలమ్మ, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

నేటి నుంచి కుంభాభిషేక వేడుకలు

సూళ్లూరుపేట,ఆగస్టు24:సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరులో సత్యాజాంబవతి సమేత అలఘ మల్లారి కృష్ణస్వామి ఆలయంలో ఆదివారం నుంచి నాలుగు రోజులపాటు అష్టబంధన మహా సంప్రోక్షణ వేడుకలు జరుగుతాయని ఆలయ ఇన్‌స్పెక్టర్ లోకేశ్వర రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి ఏర్పాట్లను టీటీడీ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం అంకురార్పణంతో ప్రారంభమై నాలుగు రోజులపాటు ప్రత్యేక హోమాలు, పూజలు చేయనున్నారు. చివరి రోజు 28న కల్యాణోత్సవం, తిరువీధి ఉత్సవం, ధ్వజారోహణం జరుగుతాయన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

తడ, ఆగస్టు 24: తడ మండల పరిధిలోని మాంబట్టు సెజ్ సమీపంలోని అపాచి పరిశ్రమ వద్ద శనివారం పోలీసులు 11మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొన్నారు. మండలంలోని కాదులూరుకు చెందిన పాల మునిశేఖర్ మోటారు సైకిల్‌లో మద్యం బాటిళ్లు తీసుకెళ్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు మాంబట్టు సెజ్ వద్దకెళ్లి నిందితుడ్ని అదుపులోకి తీసుకొని అతని వద్దనున్న 11 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండో పట్టణ సీఐగా శ్రీనివాస్



గూడూరు, ఆగస్టు 24: స్థానిక రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐగా శ్రీనివాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు వీఆర్ నుంచి బదిలీపై గూడూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు చర్యలు చేపడుతామన్నారు. చట్టాలను అతిక్రమించినా, శాంతిభ్రతలకు విఘాతం కల్పించినా చట్టపరమైన చర్యలు చేపడుతామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలువురు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు అన్నదానం



గూడూరు, ఆగస్టు 24: స్థానిక ఐసీఎస్ రోడ్డులోని మైథిలి ఆసుపత్రి వద్ద శనివారం రత్నమ్మ నర్సింగ్ కళాశాల అధినేత రమణబాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మైథిలి మాట్లాడుతూ పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంతృప్తిని పొందుతామన్నారు.

14న లోక్ అదాలత్

వెంకటగిరి, ఆగస్టు 24 :వెంకటగిరిలో సెప్టెంబరు 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జడ్జి ఓ అనూష తెలిపారు. శనివారం వెంకటగిరిలో కోర్టులో న్యాయవాదులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్‌అదాలత్‌లో తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

ఆక్రమిత భూమిలో హెచ్చరిక బోర్డు



నాయుడుపేట టౌన్, ఆగస్టు 24 : మండలంలోని కూచివాడ గ్రామంలో ఆక్రమిత భూమిలో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. సర్వే నెంబరు 140 స్వర్ణముఖినది పొరంబోకు భూమిలో ఎవరూ ప్రవేశించరాదంటూ హెచ్చరిక బోర్డును శనివారం ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు గీతావాణి తెలిపారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపింగ్ కల్పించాలి

నాయుడుపేట, ఆగస్టు 24 : కరోనా సమయంలో నిలుపుదల చేసిన డెహ్రాడూన్, చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లను నాయుడుపేటలో పునరుద్ధరించాలని సదరన్ రైల్వే ప్యాసింజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్తానయ్య, కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. ఆ మేరకు డీఆర్ఎం విశ్వనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. నాయుడుపేట సమీపాన మేనకూరు సెజ్ ఉండడంతో రైల్వేస్టేషన్‌ను అమృత్‌భారత్-2 ఫేస్ రైల్వేస్టేషన్‌గా రూపొందించాలన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

కోట, ఆగస్టు 23 : కోట క్రాస్ రోడ్డులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ పవన్‌కుమార్ శనివారం తెలిపారు. తిన్నెలపూడి స్వర్ణముఖినది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా బయట ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నాయుడుపేటటౌన్, ఆగస్టు24: నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు అర్బన్ సీఐ బాబి తెలిపారు. ఈ నెల 21వ తేదీ ఆ వ్యక్తి నాయుడుపేట రైల్వేస్టేషన్‌లో అపస్మారకస్థితిలో ఉండడంతో 108 సిబ్బంది నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతి చెందిన వ్యక్తికి సుమారు 50 నుంచి60 ఏళ్లలోపు ఉంటుందని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

వాకాడు, ఆగస్టు 24 : మండలంలోని నిడిగుర్తి పంచాయతీ బాలాజీనగర్ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మల్లాపు నారయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ రూ.10వేలు సాయం చేయగా ఆ మొత్తాన్ని టీడీపీ నాయకులు తీపలపూడి రమణయ్య, మల్లాపు ప్రదీప్‌లు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

పేద మహిళకు ఆర్థిక చేయూత

వాకాడు, ఆగస్టు 24 : బాలిరెడ్డిపాళెంలోని ఈదూరు సుజాత-వెంకటరమణయ్య కుటుంబానికి సీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర కార్యదర్శి దామా విజయకుమార్ నిత్యావసర సరుకులను అందజేశారు. విజయకుమార్ మాట్లాడుతూ ప్రవాస భారతీయులైన వెంకటసాయికృష్ణ, మీన దంపతుల సౌజన్యంతో నిత్యావసరాలను అందజేశామన్నారు. దివి అనంతాచార్యులు, ఎఎన్ఎం కొండమ్మ, ఆశా మణెమ్మ పాల్గొన్నారు.

ఓజిలిలో తాగునీటి సౌకర్యం పునరుద్ధరణ

ఓజిలి, ఆగస్టు 24 : మండల కేంద్రం ఓజిలిలో బస్టాండు ప్రాంతంతోపాటు ప్రధాన వీధులలో ఏర్పడిన తాగునీటి సమస్యకు శనివారం అధికారులు పరిష్కారం చూపించారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్‌ను పునరుద్ధరించి గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించారు. కాగా ఇక్కడి చెరువు కట్టకు సమీపంలోని శివాలయం వద్ద నుంచి గ్రామంలోకి ఏర్పాటు చేసిన పైప్‌లైన్ మరమ్మతులకు గురై నెల రోజులుగా ఈ ప్రాంతాల వాసులు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఇటీవల పలు పర్యాయాలు గ్రామస్తులు మండల స్థాయి అధికారులకు తాగునీటి సమస్యపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన కూడా చేశారు. అప్పటికీ అధికారులు పరిష్కారం చూపకపోవడంతో శుక్రవారం జరిగిన గ్రామ సభలో తాగునీటి సమస్యను టీడీపీ నాయకులు లేవనెత్తారు. దీంతో వైసీపీ ఉపసర్పంచి, టీడీపీ నాయకుల మధ్య వాదోపవాదాలు జరిగి గ్రామసభ కూడా అర్ధాంతరాంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో జిలాస్థాయి ఉన్నతాధికారులు ఈ పరిణామాలన్నింటిని సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టి తాగునీటి సౌకర్యం పునరుద్ధరించాలని మండల అధికారులను ఆదేశించడంతో పనులు చకచకా జరిగిపోయి సమస్య పరిష్కారమైంది.



పైప్‌లైన్‌కు కనెక్షన్ ఇస్తున్న సిబ్బంది

సోమశిల-స్వర్ణముఖి పైపులైన్‌పై అభ్యంతరాలు

అడ్డంకుల తొలగింపుపై తహసీల్దార్ దృష్టి

డక్కిలి, ఆగస్టు 24 : నాయుడుపేట, శ్రీసిటీలోని పరిశ్రమలకు తాగునీరు అందించేందుకు చేపట్టిన పైపులైన్ నిర్మాణంలో నెలకొన్న వివాదస్పద స్థలాలను శనివారం తహసీల్దార్ శ్రీనివాసులు పరిశీలించారు. మండలంలోని వెలికల్లు, మార్లగుంట, కందలవారిపల్లి గ్రామాల్లోని రోడ్డు మార్జిన్‌లో ఇళ్లు, గుళ్లు నిర్మించి ఉండటంతో ఆ ప్రాంతంలో పైపులైన్ నిర్మాణాన్ని గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇంటిని తొలగిస్తే అందుకు తమకు నష్టపరిహారం ఇప్పించాలని బాధితులు తహసీల్దార్‌ను కోరారు. అంతేకాకుండా వెలికల్లు, ఆమర్లగుంట గ్రామాల వద్ద రోడ్డు మార్జిన్‌కు ఆనుకుని వున్న ఆలయం తొలిగిస్తే తమకు ప్రత్యామ్నాయంగా కొత్తగా వేరే ప్రాంతంలోనైనా ఆలయాన్ని నిర్మించాలని గ్రామస్తులు పట్టుబడుతున్నారు. ఇక్కడి పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని తహసీల్దార్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించవద్దని గ్రామస్తులను కోరారు. ఈ వివాదాస్పద స్థలాలను పరిశీలించేందుకు ఈనెల 28వ తేదిన జిల్లా అదనపు కలెక్టర్లు డక్కిలికి వస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. సొంత ఇంటిని కోల్పోతే వారికి నష్టపరిహారం అందించే విషయం ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నట్లు ఆయన వివరించారు.



వెలికల్లులో భూ వివాదాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

కోస్టల్ కారిడార్ భూ బాధితులకు పరిహారంపై గ్రామసభ



మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్‌కుమార్

చిల్లకూరు, ఆగస్టు 24: మండలంలోని తమ్మినపట్నం సచివాలయంలో శనివారం చెన్నై-బెంగుళూరు కోస్టల్ కారిడార్ భూముల సాగుదారులకు పరిహారం చెల్లింపుపై ఆర్డీవో కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తమ్మినపట్నం, గుమ్మళ్లదిబ్బ, లింగవరం, పల్లివానిదిబ్బ, తీగపాళెం, తాళ్లబైట, గోనుగుంట గ్రామాల్లో కోస్టర్ కారిడార్‌కు కేటాయించిన 914 ఎకరాల భూముల్లో సర్వేచేసి సాగుదారుల జాబితాను గ్రామసభలో వెల్లడించామన్నారు. విస్తీర్ణంలో తేడా వచ్చిందని, పేర్లు మార్పు జరిగాయని, బీడుభూములుగా వచ్చాయని పలువురు సాగుదారులు అర్జీల రూపంలో అభ్యంతరాలను వ్యక్తం చేశారన్నారు. వాటిపై మళ్లీ ఈనెల 27వ తేదీ నుంచి సర్వే నిర్వహించనున్నామన్నారు. తహసీల్దారు శ్రీనివాసులు, ఏపీఐఐసీ జడ్ఎం చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ నందకుమార్, డిప్యూటీ తహసీల్దార్లు సురేంద్ర, విజయలక్ష్మి, సందీప్, నిరంజన్ పాల్గొన్నారు.

కోట : కోట మండలం కొత్తపట్నం సచివాలయంలో ఇండస్ట్రియల్ కారిడార్ భూములకు సంబంధించి శనివారం గ్రామసభ జరిగింది. ఇక్కడ పంచాయతీలోని మజరా గ్రామాల్లో ఉన్న 457.22 ఎకరాలలో ఎంజాయ్‌మెంట్ పరిధి సర్వే జరిగిన తరువాత అభ్యంతరాలపై గ్రామసభలు జరిగాయి. ఆర్డీవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కొత్తపట్నం పంచాయతీలో ఉన్న భూములపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని రైతులను కోరగా అభ్యంతరాలను లిఖితపూర్వకంగా ఇచ్చారు. తహసీల్దారు జయజయరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ చంద్రశేఖర్, వీఆర్వోలు శ్రీనివాసులు, రమణయ్య, సుబ్రహ్మణ్యం, సర్వేయర్ రామ్‌కుమార్ ఉన్నారు.

టిప్పర్, బైక్ ఢీ

● ఒకరి మృతి ● ఇద్దరికి తీవ్ర గాయాలు



గోపాలయ్య (ఫైల్)

కోట, ఆగస్టు 24 : కోట మండలం కేశవరం, కొండుగుంట గ్రామాల సరిహద్దులో శనివారం తెల్లవారుజామున టిప్పర్, బైక్ ఢీకొన్న ఘటనలో కావలి గోపాలయ్య (55) మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు... వాకాడు మండలం నెలిపూడికి చెందిన గోపాలయ్య తన కుమార్తె నవ్యతో కలసి శుక్రవారం విజయవాడకు వెళ్లారు. అక్కడ ఆ అమ్మాయి మెడిసెన్ పూర్తి చేసుకొని ఉన్నందున అక్కడ కళాశాలలో సర్టిఫికెట్లు తీసుకొని తిరిగి రైల్లో అర్థరాత్రి దాటాక గూడూరుకు చేరుకున్నారు. అక్కడ నుంచి స్వగ్రామమైన నెలిపుడికి చేరుకునేందుకు ఎలాంటి వాహనాలు లేకపోవడంతో తన గ్రామంలోని సందీప్ అనే యువకుడిని బైక్ తీసుకొని గూడూరుకు రప్పించారు. అక్కడ నుంచి ఆ యువకుడితో పాటు తండ్రి, కూతురు బైక్‌లో గూడూరు నుంచి స్వగ్రామానికి వస్తున్నారు. కేశవరం, కొండుగుంట సమీపంలో ఉన్న చెరువు దగ్గర వేగంగా వస్తున్న టిప్పర్ బైక్‌ను కొట్టి వెళ్లిపోయింది. రక్తపు మడుగులో గోపాలయ్య, ఆయన కుమార్తె పవిత్ర, సందీప్ కొట్టుమిట్టాడుతుండగా అటు వైపు వెళ్తున్న వాహనచోదకులు గుర్తించి 108 వాహనంలో గూడూరుకు తరలించగా గోపాలయ్య మార్గ మధ్యంలోనే మృతి చెందాడు. సందీప్‌ని నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి, పవిత్రను గూడూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తున్నారు. వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ పవన్ కుమార్ ఘటనాస్థలికి చేరుకొని గోపాలయ్య మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. బైక్‌ను ఢీకొట్టి వెళ్లిన టిప్పర్‌ను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా కుమార్తె మెడిసిన్ చదువు పూర్తిచేసి సర్టిఫికెట్లు తీసుకొని తండ్రితో సంతోషంగా ఇంటికి వస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరగడం, కళ్లఎదుటే తండ్రి మృతి చెందటంతో వారి స్వగ్రామమైన వాకాడు మండలం నెలిపూడిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి



మృతుడు రవిచంద్ర

ఓజిలి, ఆగస్టు 24 : ఓజిలి మండలం రాజుపాళెం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓజిలికి చెందిన గోనుపల్లి రవిచంద్ర (36) దుర్మరణం చెందాడు. ఎస్ఐ రవిబాబు కథనం మేరకు ... ఓజిలి నుంచి రాజుపాళెంకు స్కూటీపై వెళ్ళిన అతడు పెట్రోలు పట్టుకునేందుకు రోడ్డు దాటుతుండగా రాంగ్‌రూట్‌లో ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టింది. రవిచంద్ర స్కూటీతోపాటు లారీ కిందకు వెళ్ళిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలున్నారు. లారీ డ్రైవరుగా కుటుంబాన్ని పోషించుకుంటున్న రవిచంద్ర మృతితో భార్యాపిల్లలు తల్లడిల్లిపోయారు. ఎస్ఐ రవిబాబు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా అంతరిక్ష వారోత్సవాలు





సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, షార్ పూర్వ శాస్త్రవేత్త విశ్వనాథశర్మ తదితరులు, ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న విద్యార్థినులు

గూడూరు అర్బన్, ఆగస్టు 24: స్థానిక డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అంతరిక్ష వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు అంతరిక్ష విశేషాల ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన ఆలోచనలే విజయాలకు మెట్లుగా నిలుస్తాయన్నారు. చంద్రయాన్-3ని విజయవంతం ద్వారా మన దేశ కీర్తిప్రతిష్ఠలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సమకాలిన విషయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి నాగసూరి, షార్ పూర్వ శాస్త్రవేత్త విశ్వనాథశర్మ, మాధవి, శాంతి, హనుమంతరావు, సురేష్, మెహబూబి, విద్యార్థినులు పాల్గొన్నారు.

అక్టోబరు 4 నుంచి 12 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు

● భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు : టీటీడీ ఈవో

తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మంతో కలిసి ఆయన టీటీడీలో అన్ని విభాగాల అధికారులతో తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ.. పెరటాశి(తిరుమల శనివారాలు) మాసం కూడా జతకానున్న నేపథ్యంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, టీటీడీలోని అన్ని విభాగాల అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. 4వ తేదీన ధ్వజారోహణం ఉంటుందని, ఆరోజున సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. ఉదయం 8నుంచి 10 గంటల వరకు, రాత్రి 7నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయని తెలిపారు. గరుడ వాహనసేవ మాత్రం సాయంత్రం 6.30 గంటలకు మొదలవుతుందన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా తిరుమల శ్రీవారి ఆలయంలో పలు ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు చేశామని తెలిపారు. సుమారు ఏడు లక్షల లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచుతామన్నారు. టీటీడీ విజిలెన్స్, జిల్లా పోలీసులతో పటిష్ఠ భద్రతాఏర్పాట్లు చేస్తామన్నారు. గరుడసేవకు ప్రత్యేకంగా అదనపు భద్రతను కల్పిస్తామన్నారు. నిత్యం కామన్ కమాండ్ సెంటర్ ద్వారా భద్రతను పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల, తిరుపతిలో ఇంజనీరింగ్ పనులు వేగంగా చేస్తున్నామని, భక్తులకు ఆకట్టుకునేలా విద్యుత్ అలంకరణలు ఉంటాయన్నారు. వాహనసేవలు వీక్షించేందుకు మాడవీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాట్లు చేస్తామన్నారు. అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు కాటేజీల దాతలకు గదుల కేటాయింపు రద్దు చేసినట్లు వెల్లడించారు. తిరుమలలో వసతి లభించని భక్తులు తిరుపతిలోనే బస పొందాలన్నారు. కల్యాణకట్ట, మినీకల్యాణకట్టల్లో క్షురకులు నిరంతరాయంగా భక్తులకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించి అదనపు సిబ్బంది ఏర్పాటు చేసినట్లు వివరించారు. నిరంతరాయంగా అన్నప్రసాదాల వితరణ జరుగుతుందన్నారు. సరిపడ వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. బ్రహ్మోత్సవాల్లో దాదాపు 4 వేల మంది శ్రీవారి సేవకులు సేవలందిస్తారని తెలిపారు. ఎప్పటిలానే ఫొటో ఎగ్జిబిషన్, ఫల పుష్ప ప్రదర్శనశాల, ఆయుర్వేద, శిల్ప ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి కళాబృందాలు వచ్చి వాహనసేవల్లో ప్రదర్శనలు ఇస్తాయని చెప్పారు. గరుడసేవ రోజున ఘాట్‌రోడ్డులో ద్విచక్రవాహనాల రాకపోకలను రద్దుచేశామన్నారు. అలిపిరి పాత చెక్‌పోస్టు, శ్రీవారిమెట్టు వద్ద ద్విచక్రవాహనాల పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేస్తామన్నారు. మాడవీధుల్లో కార్నర్ పాయింట్స్‌లో అదనంగా భక్తులు వాహనసేవలు దర్శించే అంశంపై పరిశీలన చేస్తామని ఓ ప్రశ్నకు ఈవో బదులిచ్చారు.

అశ్లీలతకు అడ్డుకట్ట వేస్తేనే మహిళలకు రక్షణ


సమావేశంలో పాల్గొన్న క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 24: సామాజిక మాధ్యమాల్లో అశ్లీలతకు అడ్డుకట్ట వేస్తేనే సమాజంలో మహిళలకు రక్షణ లభిస్తుందని క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ఫౌండర్ కె.సుందరరాజన్ అన్నారు. శనివారం ఓ ప్రైవేటు అకాడమీ కార్యాలయంలో మహిళలపై లైంగిక దాడులు, సామాజిక మాధ్యమాల్లో అశ్లీలతపై క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు పెరిగినప్పటి నుంచి మహిళలపై లైంగికదాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతా ఘటనపై సమగ్ర విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అదే విధంగా మహిళల భద్రత కోసం కఠినమైన చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అన్వర్ బాషా, మీర్జాన్ సాహెబ్, ఇస్మాయిల్, కరీముల్లా, రఫాయేల్, రమేష్, భాస్కర్, దేవసహాయం, కోగిల ధర్మయ్య, కొండయ్య, యోహాన్, లాజర్ పాల్గొన్నారు.

పాఠశాలలకు సైన్స్ కిట్లు, పుస్తకాల అందజేత


సైన్స్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ప్రజాప్రగతి ట్రస్టు సభ్యులు

కేవీబీపురం, ఆగస్టు 24: మండలంలోని 14 పాఠశాలలకు సైన్స్ కిట్లు, 12 పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలను ప్రజాప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో అందజేశారు. కేవీబీపురంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం ప్రజాప్రగతి ట్రస్టు అధినేత శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, డీవైఈవో ప్రభాకర్‌రాజు ముఖ్యఅతిథులుగా విచ్చేసి సైన్స్ కిట్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా విద్యాభివృద్ధికి కృషి చేయడం సంతోషకరమన్నారు. డీవైఈవో మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేతులే మిన్న అని ప్రజాప్రగతి ట్రస్టు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు లక్ష్మీపతి, రవికుమార్, ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజులు నాయుడు, గోపీనాథరెడ్డి, జయ రామిరెడ్డి, సాయికృష్ణ, వెంకటకృష్ణయ్య, పావని, ఎస్ఎంసీ అధ్యక్షుడు సురేష్ రెడ్డి, సురేష్, ప్రజాప్రగతి సంస్థ సిబ్బంది చంద్రశేఖర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ వెంకన్న ఊంజలసేవ

నారాయణవనం, ఆగస్టు 24: నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకన్న ఊంజలసేవ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యకైంకర్యాలు చేపట్టారు. అనంతరం స్వామివారిని, శ్రీదేవి, భూదేవి ఉత్సవర్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ బట్టాచార్య, శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకన్న ఊంజల సేవ నిర్వహించారు.

మంత్రి కొల్లు రవీంద్రకు వీడ్కోలు

ఏర్పేడు, ఆగస్టు 24: రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రకు ఏర్పేడు మండల టీడీపీ నాయకులు వీడ్కోలు పలికారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన మంత్రి శనివారం సాయంత్రం తిరిగి విజయవాడకు బయలుదేరారు. ఈసందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో మంత్రిని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు వీడ్కోలు పలికారు.

ఇంటి స్థల సమస్య పరిష్కారం

సత్యవేడు, ఆగస్టు 24: సత్యవేడు పంచాయతీలో గత కొన్నేళ్లుగా వివాదంలో ఉన్న ఓ ఇంటి స్థల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినట్లు తహసీల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. సత్యవేడు హరిజనవాడకు చెందిన శాంతి కుటుంబానికి ఎనిమిదేళ్ల క్రితం పట్టణ సమీపంలో ఇంటి స్థలాన్ని మంజూరు చేశారు. అయితే అది రోడ్డు పోరంబోకు కావడంతో వివాదంగా మారింది. సమస్యకు పరిష్కారం చూపాలని శాంతి కుటుంబం అప్పట్నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదిమూలాన్ని సైతం కలిశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ నాయకులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, పరమశివం సమక్షంలో శాంతి కుటుంబంతో చర్చలు జరిపారు. వివాదంలో ఉన్న ఇంటిస్థలానికి బదులు పట్టణంలోని లే అవుట్‌లో స్థలం కేటాయించడంతో సమస్య పరిష్కారమైనట్లు తహసీల్దార్ తెలిపారు.

మహాభారత జ్ఞానపీఠ అవార్డు ప్రదానం


సుగణకు జ్ఞానపీఠ అవార్డు అందజేస్తున్న ఎంజీఎం ట్రస్టు సభ్యులు

ఏర్పేడు, ఆగస్టు 24: పాపానాయుడుపేటలోని ధర్మరాజస్వామి ఉత్సవాల్లో చివరిరోజున శనివారం మహాభారతంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి స్థానంలో నిలిచిన రేణిగుంట మండలం జీ పాళెం గ్రామానికి చెందిన సుగుణకు మహాభారత జ్ఞానపీఠ అవార్డు అందజేశారు. అలాగే ఏర్పేడు మండలానికి చెందిన జనార్దనశెట్టి రెండవ స్థానం, ధోరణి, ఉదయ్ కుమార్, చెంచుకృష్ణ పిళ్లై, జ్యోతి మూడం స్థానంలో నిలిచారు. వీరికి ఎంజీఎం ట్రస్టు చైర్మన్ అర్జునబాబు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాధా కృష్ణయ్య, శంకర్‌రెడ్డి, జాఫర్, రవి, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శనీశ్వరస్వామికి తైలాభిషేకం

శ్రీకాళహస్తి, ఆగస్టు 24: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వర స్వామికి శనివారం పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల అభిషేకం అనంతరం శనీశ్వరస్వామి సన్నిధిలో కలశప్రతిష్ఠ చేసి గణపతి పూజ, కలశ పూజ చేశారు. అనంతరం స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. స్వామి వారికి నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

పుత్తూరు వార్తలు

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి రాఘవేంద్ర

పుత్తూరు టౌన్, ఆగస్టు 24: పట్టణంలోని కోర్టులో వచ్చే ఈనెల 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో పోలీసు అధికారులు, న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా అవుతుందన్నారు. అన్ని కేసులను రాజీ చేసుకోవచ్చని గుర్తుచేశారు. సమావేశంలో పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి


గురవమ్మ (ఫైల్‌ఫొటో)

ఏర్పేడు, ఆగస్టు 24: ఏర్పేడు మండలం కోబాక దళితవాడకు చెందిన గురవమ్మ(53) వడదెబ్బతో మృతి చెందింది. శనివారం ఉపాధి పనులకు వెళ్లిన ఆమె ఇంటికి వెళ్తూ మార్గ మధ్యంలో సొమ్మసిల్లి పడిపోయింది. కుటుంబ సభ్యులు రేణిగుంట వద్ద ఉన్న బాలాజీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురవమ్మ మృతి చెందింది.

బాలిక అదృశ్యం

ఏర్పేడు, ఆగస్టు 24: ఏర్పేడుకు చెందిన 16 ఏళ్ల బాలిక అదృశ్యమైనట్లు ఏఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన తమ కుమార్తె తిరిగి రాలేదని తల్లిదండ్రులు శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని యువకుడి ఆత్మహత్య



శ్రీకాళహస్తి, ఆగస్టు 24: గుర్తుతెలియని యువకుడు(25) ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం శ్రీకాళహస్తి మండలంలోని గోవిందరాజు పల్లిలో వెలుగు చూసింది. రూరల్ సీఐ రవినాయక్ కథనం మేరకు.... మండలంలోని గోవిందరాజుపల్లి చెరువు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు మృతి చెంది ఉండడాన్ని పశువుల కాపర్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ సీఐ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని కిందకు దించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో పంచనామా పూర్తి చేశారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

రేపు రక్తదాన శిబిరం

శ్రీకాళహస్తి, ఆగస్టు 24: పట్టణంలోని ఎంజీఎం ఆస్పత్రి వద్ద సోమవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

పిచ్చాటూరు, ఆగస్టు 24: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన పిచ్చాటూరుని జరిగింది. ఎస్ఐ వెంకటేశ్వర్లు కథనం మేరకు... మండల కేంద్రమైన విజయపురానికి చెందిన మాబు, షరీఫ్ దంపతుల కుమార్తె దిల్షాద్(30)కు తమిళనాడులోని పులీయం తోపునకు చెందిన హుస్సేన్‌తో 15 ఏళ్ల క్రితం వివాహం అయింది. భర్తతో గొడవల కారణంగా దిల్షాద్ తరచూ అమ్మగారింటికి వచ్చేసేది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన అశోక్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇటీవల పిచ్చాటూరులో ఇల్లు అద్దెకు తీసుకుని సహజీవనం సాగిస్తున్నారు. అశోక్‌కు ఇది వరకే పెళ్లయి పిల్లలు ఉన్నారు. అతను భార్య, పిల్లలతో ఉంటూ తరచూ దిల్షాద్ వద్దకు వచ్చి వెళ్లేవాడు. గత నాలుగు రోజులుగా అశోక్ రాకపోవడంతో దిల్షాద్ ఫోన్ చేసి గొడవ పడింది. తన భార్యకు కాన్పు డేట్ కావడంతో రాలేనని అశోక్ చెప్పాడు. గంటన్నర తరువాత ఫోన్ చేసినా దిల్షాద్ తీయకపోవడంతో పిచ్చాటూరుకు వెళ్లిగా ఇంటి తలుపు గడియ పెట్టి ఉంది. చుట్టుపక్కల వారి సాయంతో గడియ పగులగొట్టి చూడగా దిల్షాద్ ఉరి వేసుకుని కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. అయితే తమ కుమార్తెను అశోక్ చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని దిల్షాద్ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, మృతురాలు దిల్షాద్‌కు ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన యువకుడి మృతి

ఏర్పేడు, ఆగస్టు 24: ఏర్పేడు మండలం రాజులపాళెం గిరిజన కాలనీకి చెందిన అశోక్(38) భార్య రెండేళ్ల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి అశోక్ మద్యానికి బానిస అయ్యాడు. దీంతో వారంరోజుల క్రితం తల్లి మందలించింది. మనస్థాపంతో ఈనెల 17న ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబసభ్యులు గుర్తించి తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యా వలంటీర్ల నియామకం

వరదయ్యపాళెం, ఆగస్టు 24: లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరదయ్యపాళెం, బుచ్చినాయుడుకండ్రిగ మండలాల్లోని పాఠశాలల్లో 56మంది విద్యా వలంటీర్లను నియమించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ జీ మాట్లాడుతూ వరదయ్యపాళెం మండలంలో 39, బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో 17మంది విద్యా వలంటీర్లను నియమించామన్నారు. సంస్థ జనరల్ మేనేజరు సునీల్‌జీ మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి విద్యా వలంటీర్లు నిబద్ధతతో పనిచేయాలన్నారు.

విద్యార్థికి అభినందన

శ్రీకాళహస్తి, ఆగస్టు 24: ఏర్పేడులోని తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎంలో చదువుతున్న పులి పోషిత మొదటి స్థానం సాధించింది. శనివారం పోషితను ఉపాధ్యాయులు అభినందించారు.

వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 24: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అభయ వెంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో వివిధ రకాల అభిషేకాలు చేశారు. ప్రత్యేక నగలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, పుత్తూరు బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారము ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి చిత్తూరు జిల్లా, ... [illegible]

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, పుత్తూరు బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారము ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి చిత్తూరు జిల్లా, పిచ్చాటూరు ... [illegible]

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ ... [illegible]

శ్రీసిటీని సందర్శించిన డీపీఐఐటీ జాయింట్ సెక్రటరీ


ఆర్‌టీఆర్‌ఎల్ ప్రారంభోత్సవంలో సంజీవ్

శ్రీసిటీ, ఆగస్టు 24: కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నేషనల్ ట్రేడ్(డీపీఐఐటీ) జాయింట్ సెక్రటరీ సంజీవ్ శనివారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు స్వాగతం పలికి శ్రీసిటీ ప్రత్యేకతలను వివరించారు. సెజ్‌లో మౌలిక వసతుల కల్పన, వ్యాపార అనుకూలతను సంజీవ్ ప్రశంసిస్తూ ఆత్మనిర్భర్ భారత్ చొరవకు శ్రీసిటీ చక్కని ఉదాహరణ అని పేర్కొన్నారు. డైకిన్, అంబర్, ఆ ప్యాక్, బ్లూస్టార్, హావెల్స్ ఇండియా, మాగ్నమ్ తదితర ఏసీ తయారీ పరిశ్రమలను సందర్శించి, ఆయా పరిశ్రమల ప్రతినిధులతో చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం ఇండియన్ రబ్బర్ మెటీరియల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఆర్ఎంఆర్ఐ)కు సంబంధించిన రబ్బర్ అండ్ టైర్ రీసెర్చ్ ల్యాబ్ (ఆర్‌టీఆర్‌ఎల్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దక్షిణ భారత దేశంలోని పరిశ్రమలకు అవసరాలు తీర్చే రబ్బర్ అండ్ టైర్ రీసెర్చ్ ల్యాబ్ స్థాపన శ్రీసిటీలో ఒక మైలు రాయి అని సంజీవ్ అభివర్ణించారు.

పేరడం గిరిజనులకు ఇళ్ల పట్టాలివ్వండి: సీపీఎం

సత్యవేడు, ఆగస్టు 24: మండలంలోని పేరడం గిరిజనులకు గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అన్యాయం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని పేరడం గిరిజనులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పేరడంలోని ప్రభుత్వ భూముల్లో అక్కడి గిరిజన కుటుంబాలు ఇళ్ల స్థలాలకోసం భూమిని చదును చేసుకున్నారని తెలిపారు. ఆ స్థలాలకు పట్టాలివ్వాలని గత ప్రభుత్వంలో పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం స్పందించి పేరడం గిరిజనులకు ఇళ్లస్థలాలను ఇవ్వాలని కోరారు. తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, సీఐ మురళీకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కేవీబీపురం మండలం సీపీఎం కార్యదర్శి నాగరాజు, గిరిజనులు పాల్గొన్నారు.

ప్రమాద రక్షణ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలి: సీఐటీయూ

సత్యవేడు, ఆగస్టు 24: పరిశ్రమల్లో ప్రమాద రక్షణ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అచ్యుతాపురం ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అచ్యుతాపురం ఘటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు వేగంగా స్పందించి, బాధితులకు పరిహారం ప్రకటించడం హర్షణీయమన్నారు. ఫార్మా యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం పరిశ్రమల్లో ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యాచారం దోషులను ఉరితీయాలి

సత్యవేడు, ఆగస్టు 24: కలకత్తాలోని ఆర్జీకర్ ఆస్పత్రిలో డ్యూటీలో ఉన్న మహిళా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడి, పాశవికంగా హత్య చేసిన వారిని ఉరితీయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు నాగార్జున, మురళి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద పట్టణంలోని పాఠశాల, కళాశాల విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకూ మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను నిరోధించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ట్రైనీ డాక్టర్‌ను హత్య చేసిన వారిని ఫాస్ట్‌ట్రాక్ ద్వారా విచారించి శిక్షను విధించాలని కోరారు. అనంతరం గాంధీ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

చెంగాలమ్మ పరమేశ్వరికి ప్రత్యేక పూజలు

వరదయ్యపాళెం, ఆగస్టు 24: వరదయ్యపాళెంలోని చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారిమూల మూర్తికి ప్రత్యేక అభిషేకం చేశారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. గోపురాలను కలశజలాలతో అభిషేకించారు. ఆలయం వద్ద చెంగాలమ్మ ముగ్గు వేశారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయకర్తలుగా వైష్ణవి, మురళీ నాయుడు, రఘురామ్, మునెయ్య వ్యవహరించారు.

సీఐలకు సన్మానం

శ్రీకాళహస్తి, ఆగస్టు 24: శ్రీకాళహస్తి టూటౌన్ సీఐ వెంకటేశ్వర్లును టీడీపీ ఎస్టీసెల్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు ఎం.సుబ్బయ్య ఆధ్వర్యంలో నాయకులు షేక్ కరీమ్, షేక్ జిలానీ, సిద్ధులయ్య సన్మానించారు. రూరల్ సీఐ రవినాయక్‌ను జడ్పీటీసీ వెంకటసుబ్బారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కామేష్‌యాదవ్, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు సన్మానించారు. అలాగే బుచ్చినాయుడుకండ్రిగ సీఐ తిమ్మయ్యను తొట్టంబేడు మండల టీడీపీ నాయకులు సుబ్బు, తొండు సురేష్, సాలి రాజా సన్మానించారు.

రక్తదానం

నారాయణవనం, ఆగస్టు 24: మండల పరిధిలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో తిరుపతి రుయా వైద్య బృందం సహకారంతో రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. 175 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల చైర్మన్ అశోక్ రాజు, ప్రిన్సిపాల్స్ చంద్రశేఖర్‌రెడ్డి, జనార్దన్‌రాజు, రమేష్, రుయా ఆస్పత్రి వైద్యురాలు దివ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సురేష్, ప్రసాద్, రవిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

పిచ్చాటూరు, ఆగస్టు 24: మండలంలోని అడవికండ్రిగ ఎంపీపీ స్కూలు విద్యార్థులకు శనివారం ఆ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గౌరి, గ్రామస్థుడు సెల్వం విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శుభదిన భోజనం

శ్రీకాళహస్తి, ఆగస్టు 24: శ్రీకాళహస్తి మండలం వెలంపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం టీడీపీ నేత వల్లూరు వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు శుభదిన భోజనం వడ్డించారు. హెచ్‌ఎం భక్తవత్సలనాయుడు, అమరనాథ నాయుడు, కిలారి మోహన్ కృష్ణ, వాసు, హరియాదవ్, చెంచయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, VANGAPATTU KIRAN KUMAR, S/o VANGAPATTU KRISHNAN, residing at 11-115, Vijaya Shankar Colony, Yogimallavaram, Tiruchanoor, Tirupati Rural, Tirupati, Andhra Pradesh - 517503, have changed my name to KIRAN KUMAR KRISHNEN with effect from 24th August 2024. Hereafter, I shall be known as KIRAN KUMAR KRISHNEN for all purposes.
AJT - 4226

FLATS FOR SALE
Chinna Residency, 2 BHK flats for sale. Occupation in 1 Month. Only few flats available. Near Mallamugunta, Tirupati. Cont. : 9642404799, 7416913440
AJT - 4224

TO-LET
తిరుమల బైపాస్, నియర్ కొర్లగుంట జంక్షన్, తిరుపతి నందు 5 అంతస్తుల కమర్షియల్ భవనం మొత్తం 5,000 Sq.Fts. ఆఫీసులకు షాపులకు బాడుగకు ఇవ్వబడును. సంప్ర. : 98484 30736.
AJT - 4225

RHEUMATOLOGY
డా.పి. దామోదరం, MD., DM (NIMS) రుమటాలజిస్ట్ - కీళ్లవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజి సెంటర్, Opp: SBH Bank, జయనగర్, తిరుపతి. సెల్: 9391344644, 7702322499
AJT-196766

రూ.50,000/-ల కమిషన్
ఏర్పేడు-శ్రీకాళహస్తి మార్గంలో IISER వెనుక ఉన్న (30'x50') 1500 చ.అడుగుల రస్ట్ పేసింగ్, తుడా అప్రూవ్డ్ హౌస్ ప్లాట్‌ను 16 లక్షలకు అమ్మింది రూ.50,000/-ల ఏజెంట్ కమిషన్‌ను పొందండి. సం.ప్ర. 83090 73928, 98855 09921
AJT-4179

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 196762

మధువర్షిణి మ్యారేజెస్
గత 21 సం॥లుగా అన్ని కులముల వారికి 1వ, 2వ పెండ్లి సంబంధములు కుదుర్చుచున్న అగ్రగామి సంస్థ. సంప్ర॥ తోట రవినాయుడు, మధువర్షిణి మ్యారేజెస్, ఒంగోలు. సెల్ : 93921 92193
AJO-200058

WANTED
ప్రముఖ సంస్థ తయారు చేయు ఉత్పత్తుల కమీషన్ పద్ధతిపై మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, నిరుద్యోగ యువతీ, యువకులు, డ్వాక్రా సంఘం లీడర్లు కావలెను. సంప్ర. : 93477 82207
AJT - 187479

GYNAECOLOGY
గత 19 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిరా క్లినిక్‌లో సేవలందించిన డా॥యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్, డా. ఎం.మమత, MBBS, MD (OBG) స్త్రీల వైద్య నిపుణులు, ఇందిర హాస్పిటల్, స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల, శివశక్తి కళ్యాణమండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. సంప్ర. : 0877-2222606, 73375 56382
AJT - 196767

WANTED
తిరుపతి, తిరుమల బైపాస్ రోడ్‌లోని ప్రముఖ Tejaswini మెడికల్ షాప్ నందు పని చేయుటకు అసిస్టెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Ph:9032265265
AJT - 4175

ఫ్లాట్స్ అమ్మబడును
రూ.1,99,000/-లకే టీటీడీ వెంకటేశ్వర స్వామి గుడి, అప్పలాయగుంట దగ్గర/ పాపానాయుడు పేట ప్రపంచ ప్రసిద్ధి చెందిన శివుని గుడి దగ్గర 20 అం॥ల ప్లాట్ నీరు, విద్యుత్ సదుపాయాలతో అమ్మ బడును. సం.ప్ర. సెల్: 83090 97277
AJT-187385

LEASE / RENT
తిరుపతి పెద్దకాపు లే అవుట్ నందు సుమారు 3700 చ.అ. గల భవనం గోడౌన్/కమర్షియల్ ఉపయోగములకు వీలుగా అద్దెకు/లీజుకు ఇవ్వబడును. సంప్ర. : 94908 44434, 63018 00764
AJT - 4216

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 198062

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k. Ph: 9160900024, 9640400073 AJH-16356

TO-LET
★ తిరుపతి, మంగళం రోడ్‌లో RTO ఆఫీసు దగ్గరలో, విష్ణు హోమ్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.104, 3BHK ఫ్లాట్ అద్దెకు కలదు. కార్ పార్కింగ్, ఈస్ట్ ఫేసింగ్. Ph: 8142084239 AJH-529

WANTED
తిరుపతిలో లాడ్జి నందు పనిచేయుటకు 1) రిసెప్షనిస్టు కావలెను. కంప్యూటర్, డ్రైవింగ్ అనుభవం కలిగి వుండవలెను. 2) ఇంటి పని, వంట పని చేయుటకు ఆడవారు కావలెను. ఉచిత భోజనము, వసతి, ఆకర్షణీయమైన జీతము. సంప్ర. : 98490 46681
AJT - 196768

PLOT FOR SALE
TUDA Approved Plots, Near Taduku, Puttur, 30x40, 5 Lakhs only. Cont. : 98492 84874
AJT - 2013

TOLET
శ్రీకాళహస్తి పెండ్లి మండపం, కోనేరు వద్ద 3 అంతస్తుల కమర్షియల్ భవనం, 12000 చ.అ. హాస్పిటల్స్‌కు, మాల్స్‌కు అనుకూలము. శ్రీ సుబ్రమణ్యేశ్వర ఆయిల్ ట్రేడర్స్. 94402 00349, 81217 53557
AJT - 4223

DIABETOLOGIST
Reva Diabetes Clinic, Best Diabetes Physican in Tirupati. Dr. Rekha Kattula, MBBS, DFM (RCGP,UK), F.Diab (M.Sc. Diabetes, UK), 18-3-60/C4, Khadi Colony, TPT, 63016 32678
AJT - 187466

COMPUTERS
Software Development, Web Design, Student Intriem projects. for Appointment ROHITH MEDHAJ PVT. LTD. #1, IInd Floor, Krishna Complex, Tirupati. 9390221409
AJT - 4203

WANTED ACCOUNTS ASSISTS
B.Com/M.Com graduates with Tally & MS Offie to work at Auditor's office,Chittoor- M.Keasavulu Naidu, Auditor, Chittoor Cell:9440737757
AJT - 4477

WANTED
శ్రీ వెంకటశివ ఫుట్‌వేర్, తీర్థకట్టవీధి, తిరుపతి నందు పనిచేయుటకు అనుభవం గల వారికి (జీతం 12 వేలు), కొత్తవారికి (జీతం 9 వేలు), ఆసక్తిగల వారు సంప్ర. : 83412 36954, 93462 50782
AJT - 4218

వాటర్ ప్రూఫింగ్
» స్లాబ్ లీకేజీలు, బాత్రూమ్ లీకేజీలు, వాటర్ ట్యాంక్ లీకేజీలు, గోడ చెమ్మలకు పగలకొట్టకుండా గ్యారెంటీగా వర్క్ చేయబడును. సంప్రదించండి. సెల్ : 93465 40767
AJB -194908

అరుణోదయ వాటర్ ప్రూఫింగ్
★ రూఫ్, బాత్ రూమ్స్, స్లాబ్, టెర్రస్, సైడ్‌వాల్స్, ట్యాంక్ లీకేజీలను క్వాలిటీ కెమికల్స్‌తో అనుభవం గల వర్కర్స్‌తో టెక్నికల్‌గా 8 సం.ల గ్యారంటీతో చేయబడును. Ph: 9642959455 AJH-528

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సమన్వయంతో చవితి వేడుకల నిర్వహణ

కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(విద్య), ఆగస్టు 24: వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని వర్గాలూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. వినాయక చవితి నేపథ్యంలో శనివారం కలెక్టరేట్‌లో సమన్వయ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జేసీ శుభం బన్సల్, మేయర్ శిరీష, మున్సిపల్ కమిషనర్ మౌర్య, వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఉత్సవకమిటీ సమన్వయంతో పండగను విజయవంతంగా నిర్వహించాలన్నారు. గజ ఈతగాళ్ల సమస్య లేకుండా మత్స్యశాఖ అధికారులను సూచించారు. పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్, బ్యారికేడింగ్ ఏర్పాట్లపై పోలీసులతో సమన్వయం చేసుకోవాలని నగర పాలకసంస్థ కమిషనర్‌కు సూచించారు. పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు చేయాలన్నారు. మట్టి విగ్రహాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే ఆరణి మాట్లాడుతూ.. వినాయక సాగర్‌లో తగినంత నీరు ఉండేలా జాగ్రత్త తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సింగిల్ విండో విధానంలో ఉత్సవ మండళ్లకు అనుమతులు మంజూరుచేసేలా చర్యలు చేపడతామని ఎస్పీ సుబ్బరాయుడు చెప్పారు. విగ్రహాల ఏర్పాటుకు రెండు, మూడు రోజులు ముందుగానే అనుమతులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, నగాభూషణరావు, తుడా సెక్రటరీ వెంకట నారాయణ, ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుశీలా దేవి, ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, భానప్రకాష్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, ఆర్సీ మునికృష్ణ, మాంగాటి గోపాల్‌రెడ్డి, గుండాల గోపీనాథ్‌రడ్డి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

జగన్ వ్యవహారశైలి విచారకరం: టీడీపీ


మాట్లాడుతున్న ఊట్ల సురేంద్రనాయుడు

తిరుపతి (ఆటోనగర్),ఆగస్టు 24 : అచ్యుతాపురంలో దుర్ఘటనలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించడం కూడా తెలియని జగన్ అయిదేళ్లు ఎలా పాలించారని టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గం అధికారప్రతినిధి ఊట్ల సురేంద్రనాయుడు విమర్శించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ సంఘటన జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే చంద్రబాబు నాయుడు వెళ్లి మృతుల కుటుంబాలకు కోటిరూపాయలు, క్షతగాత్రులకు రూ.50 లక్షలు ప్రకటించి మెరుగైన వైద్యసేవలు అందించేలా ఆదేశాలు జారీ చేశారన్నారు. క్షతగాత్రులకు భరోసా కల్పించాల్సింది పోయి జగన్ సెల్ఫీలు తీసుకోవడం, వెకిలినవ్వులు లాంటి చర్యలకు పాల్పడ్డారని ఆయన ఎద్దేవా చేశారు. సమావేశంలో టీడీపీ నాయకులు కరాటే చంద్ర, విశ్వనాథం, శ్రీరాములు, జగదీష్‌రెడ్డి, ఆముదాలతులసిలు పాల్గొన్నారు.

అలరించిన నగర సంకీర్తన

తిరుపతి(కల్చరల్) ఆగస్టు 24: రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో నగర సంకీర్తనామండలి శనివారం నిర్వహించిన నగర సంకీర్తన అలరించింది. ఉదయం 5 గంటలకు బండ్లవీధి భజనగుడి నుంచి మొదలై 7.30 గంటల వరకు గోవిందరాజ స్వామి ఆలయ మాడవీధుల్లో శాంబోలుహరనాథ్, వెంకటాద్రి, మేకల గంగయ్య, విక్రమ్ సారథ్యంలో సుమారు 50 మంది కళాకారులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో గుండాల గోపినాథ రెడ్డి, కెయస్. రాజ, నరసింహారెడ్డి, మునిరత్నంఆచారి, విక్రమ్, కన్నారెడ్డి, చెంగారెడ్డి, తిరుపాలాచారి, పార్వతి తదితర కళాకారులు పాల్గొన్నారు.

ఎస్వీయూ లా ఆఫీసర్‌గా ఆదినారాయణ

తిరుపతి(లీగల్), ఆగస్టు 24: ఎస్వీయూ లా ఆఫీసర్‌గా తిరుపతికి చెందిన సీనియర్ న్యాయవాది శాఖమూరి ఆదినారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్వీయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడులు శనివారం ఉత్తర్వులు జారీచేశారు.

సుధాయాదవ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



తిరుపతి రూరల్, ఆగస్టు24: పుదిపట్ల సర్పంచ్, టీడీపీనేత బడి సుధా యాదవ్‌కి బెంగళూరుకు చెందిన భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. సామాజిక సేవలకు గుర్తింపుగా శనివారం ఆయనకు ఆర్మీ చీఫ్ కమాండర్ కౌశిక్ విశాల్‌తో చైర్మన్ అహ్మద్, డీన్ స్వామినాథన్‌లు ఈపురస్కారాన్ని ప్రదానం చేశారు.

బంగ్లాలో హిందూ టీచర్లపై వివక్ష తగదు

తిరుపతిరూరల్, ఆగస్టు24: బంగ్లాదేశ్‌లో హిందూ టీచర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం దారుణమని హిందూ ఉపాధ్యాయసమితి జాతీయ అధ్యక్షుడు మహేష్ దేగల ఖండించారు. టీచర్ల హక్కులను హరించడాన్ని నిరసిస్తూ హక్కుల పరిరక్షణకు బంగ్లా ప్రభుత్వంపై పోరాడతామని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఉద్యోగాలు కోల్పోయిన 70మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

వ్యవసాయ కళాశాలలో వనమహోత్సవం

తిరుపతిరూరల్, ఆగస్టు24: ఎస్వీ వ్యవ సాయ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏడీ డాక్టర్ ఎంవీ రమణ మాట్లాడుతూ విద్యార్థులు నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజానికి మేలు జరిగేలా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ గణేష్‌కుమార్, డాక్టర్ శైలజ, డాక్టర్ శాంతి, డాక్టర్ రమణమూర్తి, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎంఏ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయకేతనం



తిరుపతి(విద్య), ఆగస్టు 24: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో తిరుపతి ఎమరాల్డ్స్ విద్యార్థు లు విజయకేతనం ఎగురవేశారని ఆ సంస్థల డైరెక్టర్లు గిరిధర్‌రెడ్డి, కె. విశ్వనాథరెడ్డి తెలిపారు. తమ విద్యార్థులు 54.37 శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు యశ్వంత్, ఎం. సంధ్య, ఎం.మువేష్ నాయుడు, టి. భువనేశ్వరి, జి. త్రిష, మునిలక్ష్మి, డి.రేవంత్, కేడీ లక్ష్మి, ఎం.దిలీప్ అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను డైరెక్టర్లు, అధ్యాపక బృందాన్ని డైరెక్టర్లు అభినందించారు.

విద్యాలయాల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



శ్రీచైతన్య స్కూల్‌లో రాధాకృష్ణుల వేషధారణల్లో విద్యార్థులు

తిరుపతి(విద్య), ఆగస్టు24: నగరంలోని పలు విద్యాలయాల్లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. జీఎస్ మాడవీధిలోని శ్రీచైతన్యస్కూల్‌లో చిన్నారుల చిన్నికృష్ణుల, రాధాగోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఏజీఎం జి.సురేష్, ప్రిన్సిపాల్ జయప్రకాశ్, వైస్‌ప్రిన్సిపాల్ కిశోర్ బాబు, డీన్ సురేష్, ప్రైమరీ ఇన్‌చార్జి అర్చన, సీఅండ్‌ఎం ఇన్‌చార్జి నరేంద్ర బాబు, టీచర్లు పాల్గొన్నారు. కేటీరోడ్డులోని నారాయణస్కూల్‌లో శ్రీకృష్ణుడి జీవిత విశేషాలను చిన్నారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. బైరాగిపట్టెడలోని సోక్రటీస్ ఐకాన్‌స్కూల్‌లో నృత్య ప్రదర్శనలు, గోపికా, కృష్ణుల వేషధారణలు అలరించాయి. స్థానిక ఆర్సీరోడ్డులోని సుధహా కిడ్స్ ఛాంపియన్స్ స్కూల్‌లో చిన్నారులు ఉత్సాహంగా ఉట్టికొట్టారు.

నేడు బీపీ మండల్ జయంతి వేడుకలు


మాట్లాడుతున్న బీసీ సంఘర్షణ సమితి నాయకులు

తిరుపతి(ఆటోనగర్)ఆగస్టు24: బీసీల రిజర్వేషన్ల సాధనకు పోరాడిన బీపీ మండల్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించనున్నామని బీసీ సంఘర్షణ సమితి నాయకులు ఎ.లక్ష్మయ్య తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు డీబీఆర్ ఆస్పత్రి సమీపంలోని మండల్ విగ్రహం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సుబ్రమణ్యం యాదవ్ ,రామయ్య, సాకం ప్రభాకర్, రమణలు పాల్గొన్నారు.

నేడు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ ఎన్నిక


మాట్లాడుతున్న సంస్థ నిర్వాహకులు

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 24 : సేవలను విస్తృతం చేయనున్నట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్లు రాళ్లపల్లి మాధవ నాయుడు,సుకుమార్‌రాజులు తెలిపారు. శనివారంప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2004లో ప్రారంభించిన తమ సంస్థలో 60వేలకు పైగా సభ్యులున్నారన్నారు. ఆదివారం బైరాగిపట్టెడలోని కొండారెడ్డి రాయలసీమ విద్యాసంస్థల ప్రాంగణంలో సంస్థ కార్యవర్గ ఎన్నికలు జరుగనున్నాయన్నారు. త్వరలో అంబులెన్స్ సదుపాయం కూడా అందుబాటులోకి తీసుకుని రానున్నామన్నారు. నిర్వాహకులు ఎస్.భార్గవ్, పద్మనాభం పాల్గొన్నారు.

రేపు ఇస్కాన్‌లో జన్మాష్టమి వేడుకలు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఇస్కాన్ ప్రతినిధులు - మాట్లాడుతున్న నిర్వహణ కమిటీ నాయకులు

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 24: ఇస్కాన్ శ్రీకృష్ణాలయంలో సోమవారం జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రతినిధి రేవతి రమణదాస్ తెలిపారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. సాయంత్రం ఆదివాసీ ఉత్సవం నిర్వహిస్తామన్నారు. 6.30 గంటల నుంచి టీటీడీ క్రీడామైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మికప్రసంగాలు ఉంటాయన్నారు. సోమవారం వేకువ జామున నాలుగు గంటల నుంచి మంగళహారతి, తులసి పూజ, నరసింహకీర్తన జరుగుతాయన్నారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి11.45 గంటల వరకు భక్తులకు దర్శనం ఉంటుందన్నారు. సాయంత్రం ఉట్లోత్సవం జరుగుతుందన్నారు. రాత్రి 11 గంటలకు రాధాగోవిందులకు మహాశంఖాభిషేకం జరుగుతుందన్నారు. మంగళవారం ఇస్కాన్ వ్యవస్థాపకులు భక్తివేదాంత స్వామి ప్రభుపాదుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకపూజలు జరుగుతాయన్నారు. సమావేశంలో లీలాప్రభు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి(ఆటోనగర్): స్థానిక ఇందిరా మైదానంలో శ్రీకృష్ణజన్మాష్టమి యువ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జన్మాష్టమి వేడుకలను నిర్వహించనున్నామని కమిటీ ప్రతినిధులు మహేష్‌యాదవ్, శంకర్‌యాదవ్, అన్నా అనితలు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ద్వారకలోని మధుర ఆలయ తరహా సెట్టింగును ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాయంత్రం ఉట్లోత్సవం నిర్వహించనున్నామన్నారు. నాలుగు నుంచి 14 ఏళ్ళ లోపు పిల్లలు పాల్గొనవచ్చునన్నారు. ఉట్టి కొట్టినవారిలో విజేతకు మూడు గ్రాముల బంగారు ఉంగరాన్ని బహూకరించనున్నామన్నారు. ఉదయ్ యాదవ్, క్రిష్ణయాదవ్‌లు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆకాంక్షకు దీటుగా ఎస్వీయూ అభివృద్ధి


వీసీ అప్పారావుకు జ్ఞాపిక అందజేస్తున్న నరసింహ యాదవ్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 24: సీఎం చంద్రబాబు అభీష్టం మేరకు ఎస్వీ యూనివర్సిటీని అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్ కోరారు. వర్సిటీ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడును శనివారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసింహయాదవ్ మాట్లాడుతూ.. యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేసేలా చూడాలన్నారు. పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తెస్తే, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో సంప్రదించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ యాదవ్, సాంస్కృతిక వ్యవహారాల కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి, అకడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ రాంబాబు, డాక్టర్ శేషాద్రి నాయుడు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్‌గౌడ్, నేతలు రామ్మోహన్, ఆర్కే. నాయుడు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్ కుమార్తెకు పీజీ నీట్‌లో 1173వ ర్యాంకు


తల్లిదండ్రులతో ధనుషా

తిరుపతి(విద్య), ఆగస్టు 24: మెడికల్ పీజీ ప్రవేశ పరీక్ష(నీట్)లో తిరుపతి విద్యార్థిని ధనుషాకు జాతీయ స్థాయిలో 1173వ ర్యాంకు లభించింది. విద్యార్థిని తండ్రి శివరామిరెడ్డి తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ధనుషా ఎస్వీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తిచేసి ఇటీవల నిర్వహించిన పీజీ నీట్-2024 పరీక్ష రాశారు. మొదటి ప్రయత్నంలోనే 1173వ ర్యాంకుసాధించారు.

కార్పొరేట్‌కు దీటుగా చిన్నారులకు వైద్య సేవలు



రికార్డులు పరిశీలిస్తున్న హరికిరణ్

తిరుపతి(వైద్యం), ఆగస్టు 24 : చిన్నపిల్లలకు కార్పొరేటు తరహాకు దీటుగా మెరుగైన వైద్య సేవలు అందించాలని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ హరికిరణ్ ఆదేశించారు. రుయాస్పత్రిలోని చిన్నపిల్లల విభాగాన్ని ఆయన శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల చికిత్సకు అవసరమైన అన్ని సదుపాయాలను, ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నిధులను సమకూర్చుతుందన్నారు. సిబ్బందికి సంబంధించిన రిజిస్టర్లు, ఫైళ్లను పరిశీలించారు. డీఎంహెచ్‌వో శ్రీహరి, చిన్నపిల్లల విభాగాధిపతి మనోహర్, చిన్నపిల్లల వైద్య నిపుణులు ప్రదీప్, మలేరియా అధికారి రూప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తడి,పొడి చెత్తలను వేరుచేసి సిబ్బందికి ఇవ్వండి


పూడిక తీత పనులను పరిశీలిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి, ఆగస్టు23 (ఆంధ్రజ్యోతి) : కాలువల్లో వ్యర్థాలు వేయవద్దని, తడిచెత్త-పొడిచెత్తలను వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని మేయర్ డాక్టర్ శిరీష విజ్ఞప్తి చేశారు. 'కాలువల నిండా ప్లాస్టిక్ వ్యర్థాలే' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తపై ఆమె స్పందించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మురుగు కాలువల్లో సిల్ట్ (పూడిక) తీత పనులను శనివారం ఆమె పరిశీలించారు. వర్షాలకు మునుపే రూ.90లక్షల వ్యయంతో కాలువల్లో వ్యర్థాలు తొలగిస్తున్నామన్నారు. కాలువల్లో వ్యర్థాలు వేయకుంటే సమస్యే రాదన్నారు. 27వ డివిజన్లో పూడికతీత పనులు త్వరగా చేపట్టాలని ఆదేశించారు. కాగా పారిశుధ్య కార్మికులు గ్లౌజులు లేకుండా వ్యర్థాలు బయటకు తీస్తున్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకోవాల్సిన అవసరముంది.

జడ్పీలో బదిలీలకు 575 మంది దరఖాస్తు

● ముగిసిన స్వీకరణ గడువు ● 31నాటికి ప్రక్రియ పూర్తిచేస్తామన్న సీఈవో
● కుప్పం నియోజకవర్గంలో ఎంపీడీవోల నియామకం పూర్తి

చిత్తూరు రూరల్, ఆగస్టు 24: జిల్లా పరిషత్తులో బదిలీల ప్రక్రియలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ గడువు శనివారం ముగిసింది. ఎంపీడీవోల నుంచి అటెండర్ వరకు.. వివిధ క్యాడర్లకు సంబంధించి 575 మంది బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఒకే చోట ఐదేళ్ల సర్వీసును పూర్తి చేసుకున్న వారు 297 మంది ఉన్నారు. వీరికి బదిలీలు అనివార్యం. ఐదేళ్లు పూర్తి కాని వారు కూడా వివిధ స్థానాలకు బదిలీ కావాలని ప్రజాప్రతినిధుల లెటర్లతో దరఖాస్తు చేసుకున్నారు.



కుప్పం నియోజకవర్గంలో ఎంపీడీవోల నియామకం

సీఎం చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో పనిచేసేందుకు సమర్థులైన ఎంపీడీవోలను ఏరికోరి నియమించారు. ఇక్కడ ఎంపీడీవోల నియామక ప్రక్రియను పూర్తిచేసి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కుప్పం మండలానికి సాయి లహరిని నియమించారు. ఈమె బీఎన్ కండ్రిగ నుంచి కుప్పానికి బదిలీపై వచ్చారు. వెదురుకుప్పం ఎంపీడీవో ప్రేమ్‌రాజ్‌కుమార్‌ను శాంతిపురానికి.. ఏర్పేడు ఎంపీడీవో గిడ్డయ్యను రామకుప్పానికి బదిలీ చేశారు. ఇక, ఎన్నికల బదిలీలో భాగంగా గుడుపల్లె నుంచి ఇతర జిల్లాలకు బదిలీ అయిన ఎంపీడీవో తాజ్‌మజూరూర్‌ను.. తిరిగి ఇక్కడే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సొంత జిల్లాకు బదిలీ కోసం 13 మంది దరఖాస్తు

తమ సొంత జిల్లాల్లో పోస్టింగు కావాలని 13 మంది ఎంపీడీవోలు జడ్పీ సీఈవో గ్లోరియాకు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 11 మంది కడప జిల్లా కాగా, ఇద్దరు అనంపురం జిల్లాకు చెందిన వారు. ఇతర జిల్లాల్లో బదిలీలు పీఆర్ కమిషనర్ పరిధిలో ఉండడంతో వీరి దరఖాస్తులను కమిషనర్ పీఆర్‌కు పింపించినట్లు సీఈవో తెలిపారు.

ఒకరికి మాత్రమే ఐదేళ్లు పూర్తి

చిత్తూరు ఉమ్మడి జిల్లాలో 65 మండలాలు ఉంటే అందులో 48 మండలాలకు రెగ్యులర్ ఎంపీడీవోలు ఉండగా మిగిలిన 17 చోట్ల ఈవోఆర్డీలు, ఏవోలు ఇన్‌చార్జులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ 48 మంది ఎంపీడీవోల్లో పుత్తూరు ఎంపీడీవో ఇందిరమ్మ ఒక్కరే ఒకే మండలంలో ఐదేళ్ల సర్వీసును పూర్తి చేసుకున్నారు. దీంతో ఆమెకు బదిలీ అనివార్యమైంది. మిగిలిన వారు రెండు నుంచి నాలుగేళ్ల వరకు సర్వీసులు పూర్తి చేసుకున్నారు. వీరిని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బదిలీ చేయనున్నారు. కాగా, తమకు అందిన బదిలీ దరఖాస్తులను 25 నుంచి పరిశీలించనున్నట్లు జడ్పీ సీఈవో గ్లోరియా తెలిపారు. పరిపాలన సౌలభ్యం, ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా బదిలీ ప్రక్రియను ఈనెల 31 నాటికి పూర్తి చేసి.. జాబితా ప్రకటిస్తామని చెప్పారు.

తిరుమలేశుడి సేవలో ప్రముఖులు


వేమిరెడ్డి దంపతులు - కృష్ణతేజ

తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ వెంకటేశ్వర్ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.

వైద్యురాలిపై హత్యాచారం అనాగరికం



ప్రసంగిస్తున్న ఓఆర్ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 24: కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం అనాగరికతకు సంకేతమని ఎస్వీయూ ఓఆర్ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు నిరసించారు. ఎస్వీయూ ఆర్ట్స్ బ్లాక్‌లో పౌర చైతన్యవేదిక శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఆత్మీయ సంబంధాలు కొరవడి యాంత్రిక సంబంధాలు పెరగడమే ఇలాంటి వికృత చేష్టలకు కారణమన్నారు. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాస్త్రాలతో పాటు ఈ తరానికి విలువలు బోధించవలసిన అవసరం ఉందన్నారు. పౌర చైతన్య వేదిక గౌరవాధ్యక్షులు రాఘవశర్మ మాట్లాడుతూ.. విద్యా, వైద్య రంగాలు ప్రైవేట్, కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లడమే ఇలాంటి సంఘటనలకు మూల కారణమన్నారు. ఫిలాసఫీ అధ్యాపకులు డాక్టర్ నాగలూరి దయాకర్, వాకా ప్రసాద్, అరసం రాష్ట్ర అధ్యక్షవర్గ సభ్యులు సాకం నాగరాజు, పౌర చైతన్య వేదిక ప్రతినిధులు ఏఎన్ పరమేశ్వరరావు, హరీష్, ప్రతాప్‌సింగ్, లక్ష్మి, అజయ్, వెన్నెల, యామిని, ప్రీతి, ఇందుమతి, నందిని, సాయి సాకేత్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా సభ్యత్వ కన్వీనర్‌గా వరప్రసాద్



తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఆగస్టు 24: బీజేపీ జిల్లా సభ్యత్వ కన్వీనర్‌గా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతికి చెందిన టి.డి.వరప్రసాద్ నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ్ సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప ఈమేరకు శనివారం ప్రకటించారు. జిల్లాలో ఐదు లక్షల సభ్యత్వాలను నమోదు చేయాలని వారు వరప్రసాద్‌కు సూచించారు.

కుటుంబ వ్యవస్థపై యువతకు అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.వెంకటరత్నం

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 24: మారుతున్న ఆలోచన విధానంలో భాగంగా పెళ్లికి ముందే యువతకు కుటుంబ వ్యవస్థపై అవగాహన కల్పించాలని రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం నాయుడు అభిప్రాయపడ్డారు. స్థానిక రాస్ ప్రధాన కార్యాలయంలో శనివారం కుటుంబ సలహా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెళ్లికి ముందు కుటుంబం గురించి వివరిస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. డైరెక్టర్ నాగరాజు, డాక్టర్ సుధాకర్ రెడ్డి,దిశ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ గిరిజ, న్యాయవాది సరళలు మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మధ్య ఎదురవుతున్న సవాళ్ళు, అనర్థాల గురించి వివరించారు. వీవీఎస్ రంగనాథం, సుధారాణి, నందిని, అంకమనాయుడు తదితరులు ప్రసంగించారు.

టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో వెల్ఫేర్ క్యాంటీన్ ప్రారంభం



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న సుబ్బరాయుడు

మంగళం, ఆగస్టు 24: కపిలతీర్థం వద్ద టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో వెల్ఫేర్ క్యాంటీన్‌ను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ టీముల పనితీరు బాగుందన్నారు. క్యాంటీన్ నిర్మాణంలో సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సహకారం అభినందనీయమన్నారు. అనంతరం తిరుపతి ఎస్పీ కె. శ్రీనివాస్, అనంతపురం ఎస్పీ పి. శ్రీనివాస్‌తోపాటు రైల్వేకోడూరు, కడప సబ్‌డివిజన్ల అధికారులతో ఆపరేషన్ల నిర్వహణపై చర్చించారు. గూడూరు డీఎస్పీ చెంచుబాబు, ఏపీఎఫ్ శ్రీనివాస్, ఆర్ఐలు సురేష్‌కుమార్‌రెడ్డి, కృపానంద, చిరంజీవులు, సురేష్‌కుమార్, ఎఫ్ఆర్ఓలు మురళీకృష్ణ, ప్రేమ, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖాట్మండు- పద్మావతి వర్సిటీల మధ్య ఎంవోయూ


ఇరు వర్సిటీల అధికారులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 24: నేపాల్‌లోని ఖాట్మండు యూనివర్సిటీతో పద్మావతి మహిళా యూనివర్సిటీ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. పద్మావతి వర్సిటీని శనివారం ఖాట్మండు వర్సిటీ ప్రతినిధి ఎకుమయపన్ సందర్శించారు. ఎంవోయూపై పద్మావతి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమతో చర్చించిన అనంతరం ఆమె ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఎంవోయూ ద్వారా సంగీతం, ఇంజినీరింగ్, ఫార్మసీ, లిటరేచర్, బయోటెక్ అంశాల్లో పరస్పరం సహకరించుకోనున్నారు. రిజిస్ట్రార్ రజని, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 26 మంది ఎంపిక


ఎంపికైన వారితో వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 24: సత్వా ఇన్ఫోటెక్ - ఎస్వీయూ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 26 మంది ఎంపికయ్యారు. ఈ కంపెనీ ఇప్పటికే రెండు దశలుగా జాబ్ మేళా నిర్వహించిందనీ, గతంలో 22 మంది, ప్రస్తుతం 26 మంది ఎంపికయ్యారని వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు.



కాకినాడ సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

37 లక్షల సభ్యత్వం లక్ష్యం: పురందేశ్వరి

సర్పవరం జంక్షన్ (కాకినాడ), ఆగస్టు 24: 'పదకొండవ ఆర్థిక శక్తిగా ఉన్నటువంటి భారతదేశాన్ని ప్రధాని మోదీ పాలనలో ఐదో ఆర్థిక శక్తిగా అవతరించి ప్రపంచ పటంలో ఆవిష్కరించింది. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మూడో ఆర్థికశక్తిగా చూడాలనే దిశగా బీజేపీ కూటమి ప్రయత్నిస్తోంది' అని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. శనివారం ఆమె కాకినాడలో పార్టీ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. సెప్టెంబరు 1 నుంచి ప్రారంభించే పార్టీ సభ్యత్వ నమోదుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. 37 లక్షల మంది సభ్యత్వ నమోదు లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆమె తెలిపారు. కాగా, త్వరలో జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి తమ మేనిఫెస్టోలో ఆర్టికల్ 370, 35ఏలను పునరుద్ధరిస్తామని ప్రకటించడాన్ని బట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేసే రీతిలో వ్యవహరిస్తారని మండిపడ్డారు. దీనిపై రాహుల్ గాంధీ ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ: భువనేశ్వరి

హైదరాబాద్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా పేద అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా కుప్పంలో ఈ శిక్షణ ఉంటుందని, అర్హులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందిస్తామని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ కమిటీ భేటీ

- హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ సంక్షేమ కమిటీ సమావేశానికి హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తదితరులు

న్యూఢిల్లీ, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీల సమస్యలు, వాటి పరిష్కార మార్గాలే అజెండాగా ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ సంక్షేమ కమిటీ శనివారం ఢిల్లీలో సమావేశమైంది. ఈ కమిటీలో సభ్యుడిగా ఉన్న టీడీపీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు సమావేశానికి హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి తీసుకోవలసిన చర్యలు, వారికి ప్రభుత్వం ఏ మేరకు మేలు చేయగలదన్న అంశాలపై సమావేశంలో సమీక్షించారు. ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీలకు ఏ మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లను వర్తింపజేస్తున్నారు? ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా శాఖల్లో రోస్టర్ విధానం అమలవుతోందా? లేదా? అన్న విషయాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల వివరాలను సేకరించి, దానికి అనుకూలంగా ప్రణాళికను సిద్ధం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు ఎంపీ ప్రసాదరావు తెలిపారు. బ్యాంకుల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రుణాలు తప్పకుండా మంజూరు చేయాలని ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరువ చేయాలని, ప్రభుత్వ ఆశయాన్ని గౌరవించాలని బ్యాంకులకు ఆయన సూచించారు.

స్టీల్‌ప్లాంటులో 199 మందికి షోకాజ్

- హాజరులో తేడాలకు ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు
- ముగ్గురు ఉన్నతాధికారుల పోస్టులు మార్చిన యాజమాన్యం
- ఆందోళనకర వాతావరణం సృష్టిస్తున్నారు: కార్మిక సంఘాలు

విశాఖపట్నం, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు కార్మికుల హాజరులో తేడాలు వచ్చాయని, వాటికి 15 రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ స్టీల్‌ప్లాంటు యాజమాన్యం 199 మంది ఇంజనీరింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. పనితీరు సరిగ్గా లేదని వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను ఆ పోస్టు నుంచి తప్పించి ఓఎస్డీగా మార్చేసింది. బ్లాస్ట్ ఫర్నేస్‌ల జీఎంగా వ్యవహరిస్తున్న అధికారిని ఉత్పత్తి సరిగ్గా లేదంటూ ఆ పోస్టు నుంచి తప్పించింది. మెటీరియల్ మేనేజ్‌మెంట్ జీఎంను కూడా మార్చేసింది. ఇవన్నీ శుక్రవారం రాత్రి 8గంటల సమయంలో ఒకేసారి జరిగాయని, ప్లాంటులో భయానక వాతావరణం సృష్టించి, ఏదో చేయాలని అనుకుంటున్నారని సీఐటీయూ నాయకుడు అయోధ్యరామ్ ఆందోళన వ్యక్తం చేశారు. విధులకు హాజరయ్యే వారు సమయం పూర్తికాకుండానే బయటకు వెళ్లిపోతున్నారని ఆరోపణలు రావడంతో అనేక నిరసనల మధ్య మార్చి నెల నుంచి బయోమెట్రిక్ హాజరు తీసుకుంటున్నారు. మొత్తం 12,500 మంది ఉద్యోగులు ఉండగా, వారికోసం వివిధ ప్రాంతాల్లో 250కి పైగా బయోమెట్రిక్ యంత్రాలు పెట్టారు. అలాగే మెయిన్‌గేటు వద్ద కొన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల కాంట్రాక్ట్ వర్కర్లు జాబితాలో పేర్కొన్న విధంగా విధులకు రావడం లేదని ఆరోపణలు రావడంతో వారిపైనా దృష్టి పెట్టారు. అయితే వారికి రిజిస్టర్‌లో సంతకం చేసే విధానమే పాటిస్తున్నారు. ఇప్పుడు వీరి హాజరుకు సంబంధించి తేడాలు వచ్చాయని, రిజిస్టర్‌లో సంతకాలు ఉన్నా, వారు ప్లాంటుకు వచ్చినట్టు మెయిన్‌గేటులో బయోమెట్రిక్ లేదని, దీనికి కారణాలు చెప్పాలంటూ 199 మంది ఇంజనీరింగ్ అధికారులకు యాజమాన్యం షోకాజ్ ఇచ్చింది. కాంట్రాక్టు కార్మికుల హాజరు కచ్చితంగా ఉండాలని భావించినప్పుడు వారికి కూడా బయోమెట్రిక్ తీసుకోవాల్సింది. అప్పుడు హాజరులో తేడాలు ఉంటే.. వాటిని సరఫరా చేసిన వారికే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకునే వెసులుబాటు ఉండేది. కానీ ఆ పని చేయకుండా హాజరులో తేడాకు ఇంజనీరింగ్ అధికారులను వివరణ కోరడం ఆందోళనకర వాతావరణం సృష్టించడమేనని అయోధ్యరామ్ ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులకు అధికారికంగా హాజరు చూపిస్తే న్యాయస్థానాలను ఆశ్రయించి, రెగ్యులర్ చేయాల్సిందిగా కోరే అవకాశం ఉన్నందున, ఆ సమస్య నుంచి తప్పించుకొని, మధ్యలో అధికారులను బలి చేయడానికి యాజమాన్యం ఇదంతా చేస్తోందని మండిపడ్డారు. ఇలాంటి తప్పులు ఏమైనా జరిగితే కార్మికులను సరఫరా చేసిన కాంట్రాక్టర్ పైనే చర్యలు తీసుకోవాలని, అధికారులకు షోకాజ్ ఇవ్వడం వెనుక వేరే కారణాలు ఉన్నాయని తెలిపారు. బ్లాస్ట్ ఫర్నేస్ లు నడపడానికి అవసరమైన మెటీరియల్ ఇవ్వకుండా, తగిన ఉత్పత్తి లేదంటూ అక్కడి జీఎంను తప్పించడం కూడా న్యాయం కాదని ఆయన పేర్కొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఒప్పందం రద్దు చేయాలి: సీపీఐ

అమరావతి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): గృహ, పారిశ్రామిక, వాణిజ్య విద్యుత్ కనెక్షన్లకు వద్దంటున్నా స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అదానీ సంస్థ సిద్ధమవడానికి రాష్ట్రంలో ఉన్నది చంద్రబాబు ప్రభుత్వమా? లేక జగన్ సర్కారా? అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో చేసుకున్న విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ అనాలోచిత విధానాలకు, ఆదేశాలకు తలొగ్గిన గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్తు సంస్కరణలకు పచ్చజెండా ఊపిందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఒప్పందాన్ని రద్దు చేయకపోతే మరో విద్యుత్తు ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు.

వారికి బదిలీల నుంచి మినహాయింపు

అమరావతి, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది మార్చి 31న గానీ అంతకన్నా ముందుగానీ (31-3-2025) పదవీ విరమణ పొందే ఉద్యోగులందరికీ ప్రస్తుతం జరిగే సాధారణ బదిలీల నుంచి మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 15 ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం తాజాగా మరో శాఖలోని ఉద్యోగుల బదిలీల(మొత్తం 16శాఖల్లో)కు అవకాశం కల్పిస్తూ ఆదేశాలు ఇచ్చింది. డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ విభాగంలో ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు శనివారం ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

అటకెక్కిన 'ఫిష్ ఆంధ్ర'

వైసీపీ హయాంలో వస్తు సామగ్రి కొనుగోలులో భారీ అవినీతి

- లబ్ధిదారులకు భారమైన ఫ్రాంచైజీ, బ్రాండింగ్
- వినియోగదారుల నుంచి కరువైన ఆదరణ
- లక్షల్లో నష్టపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువత



అమరావతి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికే 'ఫిష్ ఆంధ్ర' అంటూ డప్పు కొట్టిన వైసీపీ ప్రభుత్వం... ఆచరణలో భారీ అవినీతికి తెరతీసింది. వైసీపీ పార్టీ రంగులతో, ప్రచార ఆర్భాటంతో ఆరంభమైన 2,300 యూనిట్లలో చాలా వరకూ మూతపడ్డాయి. లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు రూ.లక్షల్లో నష్టపోయారు. టీడీపీ ప్రభుత్వం దీనిపై దృష్టిపెడితే అవినీతి చేపలు దొరికే అవకాశం ఉంది. లబ్ధిదారులకు నగదు రాయితీ ఇచ్చి, నిర్దేశిత ప్రమాణాలతో రిటైల్ ఔట్‌లెట్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పాల్సిన మత్స్య శాఖ... ఫ్రాంచైజీ రుసుము చెల్లించాలని, పరికరాలను తాము చెప్పిన సంస్థ నుంచే తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడే అవినీతి, అవకతవకలకు ఆస్కారం ఏర్పడింది. 'ఫిష్ ఆంధ్ర' కాస్తా... 'స్కామ్ ఆంధ్ర'గా మారింది. వస్తుసామగ్రిని తమకు అనుకూలమైన సంస్థల నుంచి కొనుగోలు చేయించి, నిధుల గోల్‌మాల్‌కు తెరదీశారు. బ్యాంకు రుణం, కేంద్రం, లబ్ధిదారుని వాటా నిధులతో వస్తు సామగ్రి కొనుగోలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన తన వంతు వాటాను విడుదల చేయలేదు. లైవ్ ఫిష్ టబ్, బల్లలు, చేపలు శుద్ధి చేసే పనిముట్లు, శీతలీకరణకు రిఫ్రిజిరేటర్, ఐస్ తయారీ యంత్రం తదితర వస్తువులు... నాణ్యత ఏ మాత్రం లేనివాటిని ఎక్కువ ధరకు కొనుగోలు చేయించారు. లోగుట్టుగా అవినీతికి పాల్పడిన వైసీపీ నేతలు, అధికారులు... ప్రచారాన్ని మాత్రం ఊదరకొట్టారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 20,000 మందికి ఉపాధి లభించిందని వైసీపీ ప్రభుత్వం ఘనంగా ప్రకటించింది. ఫ్రాంచైజీ పేరుతో ఆరంభంలో రూ.80 వేలు వసూలు చేసిన మత్స్య శాఖ... ఫిష్ ఆంధ్ర బ్రాండింగ్ కోసం ప్రతి నెలా రూ.7,000 చెల్లించాలన్న నిబంధన పెట్టింది. ప్రారంభించిన కొద్ది నెలలకే కొనుగోలు చేసిన వస్తు సామాగ్రిలో చాలా వరకూ మూలకు చేరింది. నిర్వహణ భారమయింది. లైవ్ ఫిష్ వ్యాపారానికి ఆదరణ లభించలేదు. దీంతో ఫిష్ ఆంధ్ర అటకెక్కింది. మళ్లీ 20 వేల మంది రోడ్డుపైకి వచ్చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ పథకం తీరుతెన్నులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే అనేక అవకతవకలు బయటపడతాయి.

బడితో చెడుగుడు!

నాడు-నేడుపై జగన్ సర్కారు చెప్పినవన్నీ అబద్ధాలే

- ప్రచారం కోసం పథకాన్ని వాడుకున్న వైసీపీ పెద్దలు
- చాలాచోట్ల ఎక్కడి పనులు అక్కడే నిలిపేసిన వైనం
- మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టని నేతలు
- జగన్ ప్రభుత్వంలో మూడు వేల కోట్లు పక్కదారి
- ఇప్పుడు వాటినేం చేయాలంటూ అధికారుల కసరత్తు
- పథకం పేరు 'మన బడి- మన భవిష్యత్తు'గా మార్పు
- స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల భాగస్వామ్యంతో పనులు



(అమరావతి-ఆంధ్రజ్యోతి)

'నాడు-నేడు' పథకంతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చేస్తామని గత జగన్ ప్రభుత్వం ఆర్భాటం చేసింది. అయితే ఇందులో ప్రచారం తప్ప పనులేం చేయలేదని తేలింది. చాలాచోట్ల ఎక్కడి పనులు అక్కడే వదిలేసినట్లు వెల్లడైంది. ప్రభుత్వ బడుల్లో అద్భుతాలు అంటూ రాజకీయ లబ్ధి కోసం విశ్వప్రయత్నాలు చేసిన వైసీపీ పెద్దలు... వాటిలో మౌలిక సదుపాయాల పురోగతిపై దృష్టి పెట్టలేదు. దీంతో నాడు-నేడు మధ్యలోనే ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంచనా వేయగా నాడు-నేడు రెండో దశలో కేవలం 7.88శాతం పనులే పూర్తిచేసిన విషయం బయటపడింది. 22,311 బడుల్లో రెండోదశ పథకం ప్రారంభించగా కేవలం 1,759 బడుల్లో మాత్రం పనులు పూర్తయ్యాయి. 20,552 పాఠశాలల్లో మధ్యలోనే నిలిచిపోయాయి. ఇప్పుడు వాటినెలా పూర్తిచేయాలన్న దానిపై ప్రభుత్వం దృష్టి సారించింది. తొలుత కాంట్రాక్టు విధానంలో పనులు చేయించాలని యోచించినా, తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలని నిర్ణయానికొచ్చింది. కొత్తగా ఎన్నుకున్న స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల భాగస్వామ్యంతో పనులు పూర్తి చేయాలని భావిస్తోంది. పనులు ఏ దశల్లో ఉన్నాయి? ఇంకా ఏ మేరకు నిధులు అవసరం? అనేదానిపై పాఠశాల విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. కాగా 'నాడు-నేడు' పథకం పేరును 'మన బడి-మన భవిష్యత్తు'గా ప్రభుత్వం మార్చింది.

పనుల ప్రారంభంపైనా ఆరా

పనులు మధ్యలో వదిలేయడం ఒకెత్తు అయితే అసలు ఏ ప్రాతిపదికన బడుల్లో పనులు మొదలుపెట్టారనే అంశంపై కూడా పాఠశాల విద్యాశాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. నాడు- నేడు పథకం ప్రారంభం నాటి అధికారులతో ఇటీవల సమావేశం నిర్వహించారు. ఆ బాధ్యతల నుంచి తప్పుకొని వెళ్లిపోయిన వారిని కూడా పిలిపించారు. మొదటి, రెండో దశల్లో పనులు ప్రారంభానికి బడులను ఏ ప్రాతిపదికపై ఎంపిక చేశారో తెలుసుకుంటున్నారు. నాడు-నేడు పేరుతో భారీగా నిధులు ఖర్చు చేశాక కొన్ని ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. తరగతుల విలీనం ప్రక్రియ చేపట్టడంతో కొన్ని బడుల్లో విద్యార్థుల సంఖ్య జీరోకు చేరింది. దీంతో అక్కడి టీచర్లను ఇతర పాఠశాలలకు పంపి, ఆ బడులకు తాళాలు వేశారు. అయితే విద్యార్థుల సంఖ్య అంతంతమాత్రంగా ఉన్న బడులను ఎందుకు ఎంపిక చేయాల్సి వచ్చిందో ఇప్పుడు వివరాలు సేకరిస్తున్నారు.

ప్రాథమిక పాఠశాలలపై దృష్టి

ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మెరుగ్గానే ఉన్నా ప్రాథమిక పాఠశాలల పరిస్థితి ఏటా దిగజారుతోంది. విద్యార్థులు లేక ఆ బడులు వెలవెలబోతున్నాయి. 20 మంది విద్యార్థులు కూడా లేని బడులు దాదాపు దాదాపు 12వేల వరకూ ఉన్నాయి. వీటిలో కేవలం ఒక్కరే టీచరు ఉన్నారు. దీంతో ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఆ బడుల్లోనూ ఒక్కో తరగతికి ఒక టీచర్‌ను నియమించే ఆలోచన చేస్తోంది. దాంతోపాటు అన్ని బడుల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని, వచ్చే ఏడాది నాటికి టీచర్లను పెంచి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రయత్నించాలని ప్రణాళికలు రూపొందిస్తోంది.



ఎక్కడి పనులు అక్కడే

45వేల ప్రభుత్వ బడుల్లో మొత్తం మూడు దశల్లో మౌలిక సదుపాయాల కల్పన పూర్తిచేస్తామని జగన్ ప్రభుత్వం ప్రకటించింది. మొదటి దశలో 15,715 బడుల్లో పథకం ప్రారంభించగా, దాదాపుగా పూర్తయ్యాయి. రెండోదశ పనులు 2022లో ప్రారంభించారు. 22,311 బడుల్లో వసతులు అభివృద్ధి చేయడంతో పాటు అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. రూ.8వేల కోట్ల అంచనాతో ప్రారంభించిన ఈ పనులకు ఇప్పటివరకూ రూ.4,107 కోట్లు ఖర్చు చేశారు. అయితే రూ.7వేల కోట్లకు పైగా నిధులను వివిధ రూపాల్లో సమీకరించినా వాటిని పథకానికి వినియోగించకుండా పక్కదారి పట్టించారు. నిధుల లేమితో వేల సంఖ్యలో బడుల్లో పనులు మధ్యలో నిలిచిపోయి ప్రాంగణాలన్నీ అస్తవ్యస్తంగా మారాయి. దీనిపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పల్నాడు, కడప, విజయనగరం, మన్యం మినహా ఏ జిల్లాలోనూ పది శాతం పనులు కూడా పూర్తికాలేదు.

ఇసుక అక్రమాలపై కొరడా!

- ప్రకాశం జిల్లా గనుల కార్యాలయంపై ఏసీబీ దాడులు.. రికార్డుల తనిఖీలు
- రీచ్‌ల కేటాయింపు, అక్రమ రవాణా సహా పలు అంశాలపై నిశిత పరిశీలన



ఏసీబీ అధికారులు తనిఖీ చేసిన ఒంగోలులోని గనుల శాఖ జిల్లా కార్యాలయం

ఒంగోలు(క్రైం), ఆగస్టు 24: వైసీపీ హయాంలో జరిగిన ఇసుక అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యంగా జేపీ వెంచర్స్ సంస్థ అక్రమాలను వెలికి తీయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఒంగోలులోని ప్రకాశం జిల్లా గనుల శాఖ కార్యాలయంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన తనిఖీల్లో గత ఐదేళ్లలో జిల్లాలో జరిగిన ఇసుక రీచ్‌ల కేటాయింపులు, ఇతరత్రా కీలక అంశాలపై ఆరా తీశారు. ముఖ్యంగా ఇసుక తవ్వకాలకు సంబంధించి జేపీ వెంచర్స్‌కు ఇచ్చిన అనుమతుల గురించి విచారించినట్లు తెలిసింది. కార్యాలయం గేట్లు మూసివేసి సిబ్బందిని మాత్రమే లోపలికి అనుమతించారు. రికార్డులను నిశితంగా పరిశీలించారు. ప్రకాశం జిల్లాలో ఇసుక తవ్వకాల లీజును వైసీపీ హయాంలో జేపీ వెంచర్స్‌కు ఇచ్చారు. అయితే, జేపీ వెంచర్స్ అప్పట్లో అడ్డగోలుగా తవ్వకాలు, అక్రమ రవాణా చేసినట్లు ఆరోపణలున్నాయి. వీటిపై ఏసీబీ అధికారులు సమగ్రంగా విచారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి ఎంత చెల్లించారు? అసలు బిల్లులు లేకుండా ఇసుక అక్రమ రవాణా ఎలా జరిగింది? అన్న విషయాలపై కూడా లోతుగా ఆరా తీసినట్లు సమాచారం. ఇసుక తవ్వకాలకు సంబంధించి జేపీ వెంచర్స్ ప్రభుత్వానికి రూ.13 కోట్లు చెల్లించాల్సి ఉందని గనుల శాఖ గతంలో నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. అయితే, ఆ మొత్తాన్ని ఇప్పటి వరకు చెల్లించలేదు. దీంతో బకాయిలకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఏసీబీ అధికారులు సేకరించినట్లు తెలిసింది. కాగా, ఇసుక టెండర్లలో గనుల శాఖ మాజీ డైరెక్టర్ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఏసీబీ అధికారుల తనిఖీలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

156 ఔషధాలపై కేంద్రం నిషేధం!

- జాబితాను విడుదల చేసిన ఔషధ నియంత్రణ శాఖ

గుంటూరు(మెడికల్), ఆగస్టు 24: ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని 156 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్(ఎఫ్‌డీసీ) మందులపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. తక్షణం వీటి తయారీ, పంపిణీ, విక్రయాలు నిలిపివేయాలని కేంద్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. నిషేధించిన మందుల్లో పలు యాంటీ బయోటిక్, యాంటీ అలర్జీ, అధిక రక్తపోటు, నొప్పి నివారణ మందులు, మల్టీ విటమిన్ ట్యాబ్లెట్లు తదితరాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం నియమించిన డ్రగ్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డీటీఏబీ) సూచనల మేరకు ఈ మందులపై కేంద్ర ఆరోగ్య శాఖ నిషేధం విధించింది. ఈ మేరకు ఈనెల 12వ తేదీన గెజిట్ నోటిఫికేషన్‌ను వెలువరించింది. నిషేధ మందుల జాబితాను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. తాజాగా గుంటూరు జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అధికారులు శనివారం ఆ నిషేధిత మందుల జాబితాను విడుదల చేశారు. వీటిని తక్షణం దుకాణాల నుంచి తొలగించాలని ఆదేశిస్తూ జిల్లాలోని హోల్‌సేల్, రిటైల్ మందుల దుకాణాదారులకు సర్క్యులర్ జారీ చేశారు. ఈ మందుల కాంబినేషన్‌లో హేతుబద్ధత లేదని, పైగా రోగుల చికిత్సల్లో ఈ మందుల వినియోగం వల్ల ఆరోగ్యానికి హాని కలిగే ప్రమాదం ఉందని డీటీఏబీ నిపుణులు పేర్కొన్నారు. బాగా ప్రాచుర్యంలో ఉన్న పలు ప్రముఖ కంపెనీల ఉత్పత్తులు నిషేధిత మందుల జాబితాలో ఉండటం విశేషం. మెఫనమిక్ యాసిడ్, పారా సిటమాల్ కాంబినేషన్ ఇంజెక్షన్లను సాధారణంగా నొప్పి నివారణకు వినియోగిస్తారు. ఈ కాంబినేషన్ మందు వల్ల రోగుల్లో తీవ్రమైన దుష్ఫలితాలు తలెత్తుతున్నట్లు నిపుణులు గుర్తించారు. అదేవిధంగా ఎసిక్లోఫెనాక్, పారాసిటమాల్ కాంబినేషన్ చాలా సాధారణంగా వైద్యులు ప్రిస్క్రైబ్ చేస్తుంటారు. ఈ కాంబినేషన్‌పైనా ప్రభుత్వం నిషేధం విధించింది. మొటిమల చికిత్స, ముక్కు దిబ్బడ, చర్మవ్యాధుల చికిత్సల్లో వాడే ఔషధాలు కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయి. గతంలో 2018లో కేంద్ర ప్రభుత్వం 328 ఎఫ్‌డీసీ మందులపై నిషేధం విధించింది. ఆరేళ్ల తర్వాత మరోసారి పెద్ద సంఖ్యలో మందులపై నిషేధం విధిస్తూ కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేయడం విశేషం.

ప్రకాశం ఎస్పీ డీపీతో మస్కా!

- డబ్బు గుంజేందుకు నేరగాడి యత్నం.. ఆయన ఫేస్‌బుక్ ఫ్రెండ్‌తో చాటింగ్
- ఎస్పీకి సదరు వ్యక్తి సమాచారం వెంటనే మోసగాడి నంబర్ బ్లాక్



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకాశం ఎస్పీ విడుదల చేసిన ప్రకటన. చిత్రంలో ఎస్పీ డీపీతో మోసగాడు చేసిన వాట్సాప్ చాటింగ్

ఒంగోలు (క్రైం), ఆగస్టు 24: సైబర్ నేరగాళ్లు.. రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారుల ఫొటోలు డిస్‌ప్లే పిక్చర్ (డీపీ)గా పెట్టుకొని మోసాలకు పాల్పడుతున్నారు. ప్రకాశం ఎస్పీ దామోదర్ ఫొటోను వాట్సాప్ డీపీగా పెట్టుకొని ఆయనకు తెలిసిన వ్యక్తి నుంచి ఓ మోసగాడు నగదు గుంజేందుకు ప్రయత్నించాడు. దీన్ని గమనించిన సదరు వ్యక్తి ఎస్పీకి సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన వెంటనే మోసగాడి ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేయించారు. శనివారం వెలుగు చూసిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. ఆ మోసగాడు.. ఎస్పీ ఫేస్‌బుక్ ఫ్రెండ్‌కు తొలుత 'హలో.. హౌఆర్ యూ.. వేర్ ఆర్ యూ ఎట్ ది మూమెంట్' అని మెసేజ్ పంపాడు. అనంతరం మిస్‌డ్ వాయిస్ కాల్ చేశాడు. ఆ తర్వాత కొద్దిసేపటికి చాలా అత్యవసరం, ఆపదలో ఉన్నామంటూ మెసేజ్ చేసి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నగదు పంపాలని కోరాడు. ఎస్పీకి ఆయన ఫేస్‌బుక్ ఫ్రెండ్ ఫోన్ చేసి విషయాన్ని చెప్పారు. దీంతో ఎస్పీ దామోదర్ అప్రమత్తమై వెంటనే చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రముఖుల ఫొటోలు డీపీలుగా పెట్టుకొని కొందరు మాయగాళ్లు మోసం చేస్తున్నారని, ఎవరైనా అత్యవసరమని చెప్పి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి డబ్బులు పంపాలని తొందరపెడితే నమ్మవద్దని కోరారు. అనుమానం వస్తే వెంటనే నంబర్‌ను బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో ఫైబర్ సేవల విస్తరణ

- 35 లక్షల సీపీఈలు ఇవ్వండి
- 'భారత్ నెట్' రెండో దశ కింద 635 కోట్లు రీయింబర్స్ చేయండి
- కేంద్ర మంత్రి పెమ్మసానికి సర్కారు వినతి



రాష్ట్రంలో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదికను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు అందజేస్తున్న పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్ కుమార్, ఏపీ ఫైబర్ నెట్ ఎండీ దినేశ్ కుమార్

అమరావతి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఫైబర్ నెట్ సేవలను మరింతగా విస్తరిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. దీనికిగాను తక్షణమే 35 లక్షల కస్టమైజ్డ్ ప్రెమిసెస్ ఎక్విప్‌మెంట్(సీపీఈ)లను ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. అదేవిధంగా 'భారత్ నెట్' రెండో దశ కింద రూ.635 కోట్లను రీయింబర్స్‌మెంట్ చేయాలని విన్నవించింది. ఈ మేరకు రాష్ట్ర మౌలిక సదుపాయాలకల్పన శాఖ కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్, ఫైబర్ నెట్ ఎండీ కె. దినేశ్‌కుమార్ శనివారం ఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర టెలీకమ్యూనికేషన్ల శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్‌తో భేటీ అయి అభ్యర్థించారు. రాష్ట్రంలో భారత్‌నెట్-1 కింద అమలు చేసిన ఫైబర్‌నెట్ సేవలు విజయవంతమయ్యాయని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానికి సురేశ్‌కుమార్ వివరించారు. రాష్ట్రంలో అమలు చేసిన సాంకేతిక విధానం జాతీయస్థాయిలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తొలిదశలో 9.7 లక్షల కనెక్షన్లు ఇచ్చామని, వీటిలో కొన్ని కనెక్షన్లు పోగా ప్రస్తుతం 5 లక్షల ఇళ్లకు ఫైబర్ నెట్ సేవలు అందుతున్నాయని సురేశ్‌కుమార్ వివరించారు. వీటితో పాటు 6,200 పాఠశాలలు, 1,978 ఆరోగ్య కేంద్రాలు, 11,254 గ్రామ పంచాయితీలు, 193 టెలికం టవర్లు, 9,104 ప్రభుత్వ సంస్థలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఫైబర్ నెట్ సేవలు విస్తరించేందుకు సీపీఈల అవసరం చాలా ఉందన్నారు. తక్షణమే 35 లక్షల సీపీఈ బాక్సులు కావాలని కోరారు. భారత్ నెట్-1 కింద ఉమ్మడి విశాఖ, చిత్తూరు జిల్లాల్లోని 57 మండలాలు, 1,692 గ్రామపంచాయతీలలో ఫైబర్‌నెట్ సేవలు అందించామన్నారు. రాష్ట్రంలో ఈ సేవలు విస్తరించేందుకు వీలుగా భారత్ నెట్ 2వ దశ కింద రూ.635 కోట్లను తక్షణమే రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- 'ఆంధ్రజ్యోతి' కథనంపై వ్యవసాయశాఖ డైరెక్టర్ వివరణ

అమరావతి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని, డిమాండ్, సరఫరా, పంపిణీ తీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ఎక్కడైనా ఎరువుల్ని అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతును వేధిస్తున్న యూరియా, డీఏపీ కొరత' శనివారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంపై ఆయన వివరణ ఇచ్చారు. సెప్టెంబరుతో ముగిసే ఖరీఫ్ సీజన్‌లో 6.5లక్షల టన్నుల యూరియా, 2.30లక్షల టన్నుల డీఏపీ అవసరం ఉండగా, ఇప్పటికే 6.68లక్షల టన్నుల యూరియా, 1.92లక్షల టన్నుల డీఏపీ సొసైటీలు, డీలర్లు, టోకు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉందని చెప్పారు. పక్షం రోజులుగా ఎరువుల విక్రయాలకు సంబంధించి ఎఫ్ఎంఎస్‌లో నమోదులో జాప్యం వల్ల రికార్డుల్లో నిల్వలకు, వాస్తవ నిల్వలకు కొంత వ్యత్యాసం ఉన్న విషయం వాస్తవమేనన్నారు. వర్షాలు కురిసిన, డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ఎరువులు కేటాయించడం తప్ప.. ఇతర రాష్ట్రాలకు ఎరువుల్ని మళ్లించడం లేదని స్పష్టం చేశారు. రాబోయే సంవత్సరాల్లో నానో ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించే దిశగా వ్యవసాయశాఖ కృషి చేస్తుందన్నారు.

గత ఐదేళ్లలో వాణిజ్య పన్నులశాఖలో అవినీతి, అక్రమాలు

- ఏసీబీతో దర్యాప్తు చేయించాలి: కేఆర్ సూర్యనారాయణ

విజయవాడ(వన్‌టౌన్), ఆగస్టు 24: రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అక్రమాలపై ఏసీబీ లేదా విజిలెన్స్ శాఖలతో పూర్తి స్థాయి దర్యాప్తు చేయించి, బాధ్యులైన ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ సర్వీసెస్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. శనివారం విజయవాడలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సంఘ అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ మాట్లాడుతూ గత రెండేళ్లలో రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించి వందలాది మంది కిందిస్థాయి ఉద్యోగులను దూర ప్రాంతాలకు బదిలీ చేశారని, వీటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. 750 మందికి పైగా ఉన్న ఏపీటీఓలను ఖాళీగా ఉంచి వేతనాలిస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, వీరందరికీ వెంటనే చట్టబద్ధమైన అధికారాలు కల్పించాలని కోరారు. విశాఖపట్నం, విజయవాడ-1 డివిజన్లలో క్రమశిక్షణ, దర్యాప్తుల పేరిట క్రిందిస్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేశారని, బాధ్యులైన ఉన్నతాధికారులను ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఎం. రమేష్ కుమార్, 16 డివిజన్లకు చెందిన అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.